



# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 27, జూన్ 2023 | 16 పేజీలు


## పారిశుద్ధ్య కార్మికులను

# గౌరవిద్దాం

### శానిటేషన్ సిబ్బంది వల్లే స్వచ్ఛతలో జిల్లా ప్రగతిని సాధించింది

### కరోనా సమయంలో శానిటేషన్ వర్కర్లు అందించిన సేవలు ఎనలేనివి

### శానిటేషన్ వర్కర్లకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలి, హెల్త్ క్యాంపులను నిర్వహించాలి

### పారిశుద్ధ్య కార్మికులను ఇంటి వ్యక్తులుగా గుర్తించి గౌరవించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

2 లో..


**కరీంనగర్ ప్రభాతవార్త:** పల్లె ప్రగతి పట్టణ ప్రగతి ద్వారా పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండి, ఆరోగ్యకర జీవనానికి దోహదపడుతున్నాయి అంటే దానికి పారిశుద్ధ్య కార్మికులే మూల కారణమని, వారి జీవితాలు ఉండేలా, ఆరోగ్యంగా ఉండేలా చూడవలసిన బాధ్యత, గౌరవించే బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు.




## మౌలిక వసతుల కల్పన పనులు

# త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వ పేజీలో...




# గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎలాంటి సమస్యలు తలెత్తవద్దు

### పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ బిఎస్ లత

9లో...

# పారిశుద్ధ్య కార్మికులను గౌరవిద్దాం

మొదటి పేజీ తురువాయి..





యూనిసెఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ ప్రనాంతాల ఉద్యోగులు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన వారితో రెండు రోజుల వర్క్ షాప్ సోమవారం జిల్లా కేంద్రంలోని మైత్రి హోటల్‌లో నిర్వహించిన సేఫ్టీ, డిగ్నిటి ఆఫ్ సానిటేషన్ వర్కర్స్ ఇన్ రూరల్ ఇండియా అనే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 5 రంగాల్లో ప్రతిభను కనబరిచిన తిమ్మాపూర్, చామనపల్లి, గట్టుబూత్కూర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కరీంనగర్ జిల్లా ఓడిఎఫ్, ఓడిఎఫ్ ప్లస్, ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ వంటివి సాధించిందన్నారు. భారతదేశ స్థాయిలో స్వచ్ఛత అవార్డులను సాధించిందంటే పర్యవేక్షిస్తూ ఆదేశాలిచ్చే అధికారులను ఎంతమంది ఉన్న కేవలం సానిటేషన్ వర్కర్ల వల్ల మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఉపాధినిచ్చే పరిశ్రమలకు ఎదైన అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు నష్టనివారణకు ఇన్స్యూరెన్స్ చేసుకుంటాం, కాని మన కోసం సమాజం కోసం నిరంతరం మురుగు కాలువలు, దుమ్ము, దుర్వాసనలలో సానిటేషన్ పనులు నిర్వహించే కార్మికులకు మాత్రం ఎటువంటి ఇన్స్యూరెన్స్ ఉండదని, ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచాన్నె గడగడలాడించిన కరోనా కోవిడ్ వైరస్ వ్యాప్తి చేందినప్పుడు అందరూ ఇంటివద్ద నుండే పనులు చేపడితే డాక్టర్లు, సానిటేషన్ వర్కర్లు మాత్రమే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సేవలను అందించారని, అందులో సానిటేషన్ వర్కర్లు అందించిన సేవలు ఎనలేనివని, వారిని ఇంటి వ్యక్తులుగా గుర్తించి గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణం కొరకు కృషి చేసే సానిటేషన్ వర్కర్లు మాత్రం మార్పు తయారీదారులని వారిపై వివక్షను చూపించరాదని వారిని అభినందించాలన్నారు. అదేవిధంగా సానిటేషన్ వర్కర్లకు వీక్లి ఆఫ్‌లు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిఆర్డిఓను ఆదేశించారు. సానిటేషన్ వర్కర్ల సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇటీవల తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో సఫాయన్న సలామన్న అనే ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించిందని గుర్తు చేశారు. భారతదేశంలోనే గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ట్రాక్టర్లు, ట్రాలీలు, స్వీపింగ్ మిషన్లు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు ఉన్న ఎకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ–పట్టణ ప్రాంతాల ఉద్యోగులు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ తదితరులు కరీంనగర్, భద్రాద్రికొత్తగూడెం, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన వారితో ఏర్పాటు చేసిన 2 రోజుల వర్క్ షాప్‌లో పాల్గొన్న వారందరికీ కలెక్టర్ అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ శ్రీలత, యూనిసెఫ్ జిల్లా సమన్వయ కర్త కిషన్ స్వామి, యూనిసెఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వెంకటేష్, ఫణి కుమార్, కాళేశ్వర్, ఆంధ్ర ప్రదేశ్ నుండి శ్రావ్య, భాను, ఎస్బి ఎం రమేష్, వేణు, డాక్టర్ సుజాత, కళ్యాణి, తాళ్ల వెంకటేష్, రవీందర్, గట్టు బొత్కూర్ సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్స్‌లు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పన పనులు త్వరిగతిన పూర్తిచేయాలి

మొదటి పేజీ తురువాయి..

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**బీసీ, ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న రెండు పడకల గదుల పరిశీలన**

**లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మూడు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రెండు పడకల గదుల ఇండ్ల కాలనీల్లో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడానికి చేపడుతున్న పనులను త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 10 కోట్ల 56లక్షల రూపాయలతో నిర్మించిన 168, ఎస్సీ కాలనీలో 6 కోట్ల 43లక్షలతో నిర్మించిన 104 రెండు పడకల గదుల ఇండ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మించిన ఇండ్లను అందుబాటులోకి తీసుకువచ్చేలా సిద్ధం చేయాలన్నారు. విద్యుత్, నీటి సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. కాలనీల్లో ఇండ్ల ముందు మొక్కలు నాటాలని సూచించారు. పగిలిపోయిన కిటికీల అద్దాల స్థానంలో కొత్తవి అమర్చాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గ్రామసభ నిర్వహించి మూడు రోజుల్లో గా పూర్తి చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కాలనీలను శుభ్రం చేయాలని ఎంపీడీఓకు సూచించారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈఈ సూర్యప్రకాష్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ విరూపాక్ష, 9వ ప్యాకేజీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఈ భాస్కర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు వద్దు ఆధారాలతో ఉంటే చర్చకు సిద్ధం

**- నాగ్రామం అని చెప్పుకునే మీ ఊర్లో ఏఒక్కరోజు నిద్రించావా**

**- మండల ప్రజలు ఎందుకు నిన్ను ఓడించారు**

**- సుడా ఛైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** పూటకో పార్టీ మారుస్తూ, ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన పొలిటికల్ బ్రోకర్ డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అని సుడా ఛైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం గంగిపల్లిలో పార్టీ చేరికల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై అవగాహన లోపంతో మాట్లాడారని తీవ్రంగా ఖండించారు. నాస్వగ్రామం పచ్చునూర్ అని చెప్పుకునే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీ గ్రామంలో నీ ఇంట్లో గాని నీ బంధువుల ఇంట్లో కానీ ఏఒక్క రోజు నిద్రించావా... గ్రామ ప్రజలపై సేవా చేయాలని గుణమే ఉంటే ఏసేవా కార్యక్రమాలు చేపట్టారో చెప్పాలని, కేవలం రాజకీయం కోసమే నాగ్రామం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. డాక్టర్ కవ్వంపల్లి మండల వాసివైతే ప్రజలు ఎన్నికల్లో నిన్ను ఎందుకు ఓడించారు. పార్టీలు మార్చే నీకు రాబోయే రోజుల్లె కాంగ్రెస్ పార్టీలో టికెట్ వస్తుందో లేదో నీకే క్లారిటీ లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాలనలో గ్రామంలోని చెరువులు, కుంటలు ఎండాకాంలో ఎండిన దాఖాలాలు లేవని, చెరువులు కుంటలు నిండుకుండలా కలకలాడాయాన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల గురించి నిధులు, నియామకాలు, గురించి తెలుసుకొని కవ్వంపల్లి మాట్లాడాలి తప్ప అజ్ఞానిలాగా మాట్లాడవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఎన్ని మెడికల్ కాలేజీలను మంజూరు చేశారో, ఎన్ని ప్రాజెక్టులు కట్టారో, ఏమి అభివృద్ధి చేశారో ఆధారాలతోని కవ్వంపల్లి చర్చకు రావాలని సవాలు విసిరారు. ప్రభుత్వ పాలనలో 25టీఎంసీల నీటిని మిడ్ మానేరులో నింపామని, అంతేకాకుండా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, ఎల్లంపల్లి ఎన్నో ప్రాజెక్టులు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఎల్ఎండి ద్వారా కాంగ్రెస్ పాలనలో 66ఎకరాలకు సాగునీరు అందిస్తే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక లక్ష 1,42వేల ఎకరాలకు నీటిని అందించిన ఘనత ప్రభుత్వాన్ని అన్నారు. కాళేశ్వం ప్రాజెక్టు గొప్పతనం గురించి డిస్కవరీ ఛానల్‌లోనే చూపించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు మొదట విద్యుత్‌శాఖ, పోలీస్‌శాఖలో లక్షలాది ఉద్యోగాలను కల్పించామని, అంతేకాకుండా దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో 104ఐటీ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత ప్రభుత్వాన్నిదే అన్నారు. పదేళ్ల తెలంగాణ ప్రభుత్దంలో 32మెడికల్ కాలేజీలను, ఉమ్మడి జిల్లాకు నాలుగు కాలేజీలను తీసుకువచ్చామన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌పై ఆరోపించే ముందు అవగాహన లేకుండా మాట్లాడితే ఊరుకునేదేలేదని కవ్వంపల్లికి హెచ్చరించారు. డాక్టర్ రసమయి బాలకిషన్ తెలంగాణ ఉధ్యమంలో కేసీఆర్ వెంట ఉండి ఉధ్యమంలో లక్షల మందికి ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించిన నేత అన్నారు. రాష్ట్రంలో కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో కవ్వంపల్లికి తెలియదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, పార్టీ నేతలపై మరోసారి అరోపిస్తే ఊరుకునేదిలేదని ఖబర్దార్ అని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, మర్రి కొండయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి మురళి, మాజీ మండల అధ్యక్షుడు శాతరాజు యాదగిరి, పురం అనిల్, సందీప్, రామగిరి ఆంజనేయులు, అనిల్, రఘు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# డ్రోన్‌తో పురుగు మందుల పిచికారి

**- అన్నం రాజేందర్ రెడ్డి**




**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ పిఏసిఎస్ పరిధిలోని గ్రామాల రైతులు పంటలకు డ్రోన్ సహాయంతో పురుగు మందుల పిచికారి చేసుకునేలా ఇఫ్కో కంపెనీ వారి సౌజన్యంతో డ్రోన్‌ను అందుబాటులోకి తేనున్నామని ఛైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇది రైతుకు ఎంతో సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవడానికి ఉపయోగపడుతుందని, అందులో భాగంగా సోమవారం ఇఫ్కో ఏరియా మెనేజర్ నరేష్, పిఏసిఎస్ బ్రాంచ్‌లో నానో యూరియా, డిఏపి గూర్చి రైతులతో సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డితోపాటు పాలక వర్గ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాగు భూములను పేదలకు ఇవ్వాలి

**- కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు ప్రభుత్వ సాగు భూములను కేటాయించి ఆదుకోవాలని ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సంగీత సత్యనారాయణను కలిసి అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు గ్రామస్తులు మాట్లాడారు. గ్రామంలోని సర్వే నెంబర్ 215, 227, 273, 284లల దాదాపు 600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, రాజకీయ పలుకుబడి, ఆర్థిక బలం ఉన్న కొఒంత మంది వ్యక్తులు, అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు ప్రభుత్వ వ్యసాయ భూములు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు కుంభోజి సత్యనారాయణ, కుంతాల సంతోష్, ఎర్రోజు నరేష్, పుప్పాల లక్ష్మి, గుండేటి లలిత, తొర్తి రేణుక, గుండేటి నర్మద, తాటిపాముల రమ్య, సిలివేరి మనోజ్, కనుకుంట్ల రేన, సాహేబి, కుంతాల సౌందర్య తదితరులున్నారు.

## గాయపడ్డ వారిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం జెన్‌కో జూనియర్ ప్లాంట్ అటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముస్తఫా బాబా కూతురు వివాహం గోదావరిఖనిలో జరుగగా, హైదరాబాద్‌లో రిసెప్షన్‌కు హాజరై సోమవారం తిరిగి వస్తున్న 40 మందిబంధు మిత్రులతో కూడిన ప్రైవేట్ బస్సు సోమవారం ఉదయం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ ఆదేశాలతో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహెద్ పాషా, సమన్వయ కమిటీ సభ్యులు పోలాడి శ్రీనివాస రావు, పెద్దపల్లి యువజన విభాగం నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది ఆసుపత్రిలో గాయపడ్డ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్యులకు ఫోన్ ద్వారా సూచించారు. తక్షణ సహాయంగా ఎమ్మెల్యే 10వేల రూపాయలను నాయకుల ద్వారా అందించారు. అదేవిధంగా వైద్యఖర్చులు 33వేల రూపాయలు కాగా 20వేల రూపాయలకు తగ్గించి ఎమ్మెల్యే మాట్లాడారు.



# విద్యుత్ శక్తి రంగంలో.. ఈఈఈ విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు.. కిట్స్ ప్రిన్సిపల్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

నేటి ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగంలో విద్యుత్ శక్తి రంగం ప్రజల అవసరాలను, పారిశ్రామిక అవసరాలను తీర్చే ఒక అతి ముఖ్యమైన సాధనమని ఈ రంగంలో ఈఈఈ అభ్యసిస్తున్న విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని కమల ఇన్స్టూట్ ఆఫ్ టెక్నాలజీ ఆండ్ సైన్స్ (సింగపూర్ కిట్స్) ప్రిన్సిపల్ డాక్టర్ కే శంకర్ పేర్కొన్నారు. సోమవారం కిట్స్ కళాశాలలో జరిగిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగ విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన కృతజ్ఞత సభలో ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా సాంప్రాదేయతర ఇంధన వనరులైన సూర్యరశ్మి, పవన విద్యుత్తులను ఉత్పత్తికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వబడుతున్నదని నేడు రవాణా రంగంలో సైతం మల్టినేషన్ కంపెనీలు పెట్రోల్, డిజీల్‌తో నడిచే వాహనాల స్థానంలో ఎలక్రికల్ వెహికిల స్ వచ్చాయని అందువలన విద్యార్థులకు ఎంతో ఉపాధి అవకాశాలు మరింత మెండుగా ఉంటాయని ప్రిన్సిపల్ శంకర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోజరోజుకు శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న పలు విధానాలైన మార్పులు, విద్యుత్ శక్తి రంగాన్ని మరింత ప్రభావితం చేస్తున్నాయని






విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని ప్రిన్సిపల్ బోధించారు. వాతవారణ కాలుష్య కారకములైన కార్బన్‌డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్‌లను తగ్గించుటకు జరుగుతున్న కృషిలో భాగంగా సోలార్ ఎనర్జీ విండ్ ఎనర్జీలకు మరింత ప్రాముఖ్యత లభిస్తుందని ఆయన అన్నారు. క్యాంపస్ ప్లేస్‌మంట్స్ ద్వారా ఇప్పటికే ఉద్యోగం సాధించిన విద్యార్థులను డాక్టర్ శంకర్ అభినందించారు. ఉన్నత చదువుల కోసం బయటకు వెళ్లే విద్యార్థులు సరికొత్త సాంకేతిక కోర్సులను ఎంచుకోవాలని డాక్టర శంకర్ సూచించారు. విద్యార్థులు తాము కళాశాలలో పొందిన అనుభుతూలను పంచుకున్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తమకు భోదించిన అధ్యాపకులతో తమకు ఉన్న అనుబంధాన్ని ఒక్కోక్క విద్యార్థి వివరిస్తున్నప్పుడు సమావేశంలో ఉన్న విద్యార్థులు బావోద్వేగానికి గురైయ్యారు. తమకు భోదన చేసిన అధ్యాపకులకు జన్మజన్మలకు ఋణపడి ఉంటామని విద్యార్థులు తెలిపారు. కళాశాల తరగతి గదులలో మాత్రమే కాకుండా, గ్రంథాలయాలలో, మల్టీనేషన్ కంపెనీలలో ఉద్యోగం పొందుటకు అధ్యాపకులు ఇచ్చిన శిక్షణ తమ జీవితాలను నిలబెట్టిందని విద్యార్థులు వాపోయారు. అనంతరం ప్రిన్సిపల్ శంకర్, విభాగాధిపతి డాక్టర్ యోగేష్ యశ్వంత్, పుండలిక్ రిజస్ట్రర్ పి వెంకటయ్య, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని కె విజయలక్ష్మితో పాటు అధ్యాపకులు డాక్టర్ డి వేణుగోపాల్, అభిషేక్‌రెడ్డి, జి మల్లయ్యలతో పాటు పలువురు అధికారులు పాల్గొనగా విద్యార్థులు, అధ్యాపకులను శాలువాలతో సన్మానించి సత్కరించారు.

# కౌశిక్‌రెడ్డిని జైలుకు పంపె వరకు ముదిరాజ్‌ల పోరాటం ఆగదు

## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు

## పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మకు పాడే కట్టిన ముదిరాజ్‌లు

## కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర-దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి జైలుకు పంపె వరకు ముదిరాజ్‌ల పోరాటం ఆగదని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు అన్నారు. ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వీరబోయిన రమేష్ అధ్యక్షతన సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పాడి కౌశిక్‌రెడ్డి పాడే కట్టి నిర్వహించిన శవయాత్రలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లతో స్థానిక సుభాష్‌నగర్ నుండి మొదలయిన భారి ఊరేగింపుతో కూడిన శవయాత్ర ప్రధానరహదారి గుండా అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. అనంతరం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా హన్మాండ్లు వ ా ట్లా డ ు తూ ా ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు బహిరంగ క్షేమాపన చెప్పాలని, లేని పక్షంలో కౌశిక్‌రెడ్డికి భవిష్యత్తులో తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్‌లు 60లక్షల మంది ఉండి, 80 నుండి 90 ఎమ్మెల్యే నియోజకవర్గాలలో గెలుపోటములను శాశించే స్థాయిలో ముదిరాజ్‌లు ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని పార్టీ అధ్యక్షులు కెటిఆర్, ముఖ్యమంత్రి కెసిఆర్‌లు ఎమ్మెల్సీ పదవి నుండి, పార్టీ నుండి బహిస్కరిచాలని డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డికి



వ్యతీరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు నాగారపు దేవేందర్, శివంది దేవేందర్, నరుసయ్య, పిట్ల బాబు, సంజీవ్, మెతుకు రాజు, అరిగే రమేష్, దేవదాసు, స్వామి, శివయ్య, పరుశరాములు, శ్రీశైలం, సంతోష్, ఆనందం, లక్ష్మయ్య, నారాయణ, రాజులతో పాటు పెద్ద ఎత్తున సంఘ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ముచ్చర్ల గ్రామంలో సైతం కౌశిక్‌రెడ్డి శవయాత్ర నిర్వహించారు. కౌశిక్‌రెడ్డికి వ్యతీరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు

# కోనరావుపేటలో పాఠశాలల బంద్ విజయవంతం..

## -ఏబీవీపీ మండల కన్వీనర్ పూజం కార్తీక్

కోనరావుపేట,ప్రభాతవార్త

విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన పాఠశాలల బంద్‌లో భాగంగా కోనరావుపేట మండలంలో బంద్ విజయవంతమైందని ఏబీవీపీ మండల కన్వీనర్ పూజం కార్తీక్ తెలిపారు. సోమవారం కోనరావుపేట మండలంలోని ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలను మూసివేసిన తర్వాత ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దశాబ్ధి కాలం గడిచిన ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు పూర్తిగా విద్యను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. నిర్బంద విద్య అంటూ ప్రగల్బాలు పలికి, వాటి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

రెగ్యూలైరేజషన్ పేరు మీద 8624 ప్రభుత్వ పాఠశాలను మూసివేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమైందన్నారు.6800 ప్రాథమిక పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారని అన్నారు. 596 మండలాల్లో 578 మండలాలకు విద్యాధికారులు లేరని, పాఠశాలలో కనీసం స్వీపర్స్ లేక, విద్యార్థులచే పనులు చేయిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యహక్కు చట్టం అమలు చేయాలని,మన ఊరు మన బడి పేరిట రూ.7 కోట్ల నిధులు కేటాయించి,వాటి పనులు నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో 15 వేల టీచర్‌లు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని పూజం కార్తీక్ డిమాండ్ చేశారు.



# డ్రగ్స్ నిషేధంపై అవగహన సదస్సు

## యువత గంజాయికి బానిస కావద్దు

## మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్

పెగడపల్లి, ప్రభాతవార్త :



యువత గంజాయికి బానిస కావద్దని, జివీతాలను నాశనం చేసుకోవద్దని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ అన్నారు. మండలంలోని మోడల్ స్కూలులో గంజాయి, డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు సోమవారం అవగహన కార్య క్రమాన్ని పోలీసుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. తమ తల్లి తండ్రుల ఆశయాలను నేరవేర్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఉపాధ్యాయులు మనోజ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్ఠి బొమ్మ దహనం

పెగడపల్లి, ప్రభాతవార్త :



ముదిరాజ్ కులస్తులపై అనుచిత వాక్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్ఠి బొమ్మను మండల ముదిరాజ్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లపై అనుచిత వాక్యలు చేసిన ఎమ్మెల్సీకి తగిన బుద్ది చెపుతామని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండు రవి, మల్లేశం, ముదిరాజ్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మత్తుకు బానిసయ్యి భవిష్యత్‌ను చిత్తు చేసుకోవద్దు

గోదావరిఖని, ప్రభాతవార్త.




మత్తుకు బానిసయ్యి యువత భవిష్యత్‌ను చిత్తు చేసుకోవద్దని రామగుండం ఎక్సైజ్ సిఐ సుంకరి రమేష్ అన్నారు. యాంటీ డ్రగ్స్ డేను పురస్కరించుకని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో రామగుండం లయన్స్ మగువ, గోదావరిఖని ఎక్సైజ్ శాఖ సంయుక్త నిర్వహణలో మాదక ద్రవ్యాల మీద యుద్ధం అనే కార్యక్రమాన్ని ఎక్సైజ్ సిఐ సుంకరి రమేష్ ప్రారంభించారు. ఈ ప్రాంత విద్యా సంస్థల్లో విద్యార్థులకు మత్తు వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కార్మిక క్షేత్రంలో ప్రబలుతున్న ఈ వ్యవసనాన్ని ఈ ప్రాంతం నుంచి తరిమికొడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జహీర్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ కలంధర్ బాషా, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుబ్బారావు, స్వచ్ఛంద సంఘాల సలహాదారులు దయానంద్ గాంధీ, మగువ బాధ్యులు సొమారపు లావణ్య, డాక్టర్ లక్ష్మి వాణి, గాలి సునీత తదితరులున్నారు.

కోరుట్ల వార్త

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి..

## -పోస్టర్ ఆవిష్కరణలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్



కోనరావుపేట,ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా వికలాంగులు,వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ, పోస్టర్ ఆవిష్కరించి, మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక టాస్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలపడం కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసిందన్నారు. చిన్న వయస్సు లోనే సమాజంలో యువత గంజాయి,మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలను ఎవరైనా అమ్మిన, కొనుగోలు చేసిన స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం బాధ్యతాయుతంగా డ్రగ్స్ సరఫరా నియంత్రించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజల్లో మరింతా వీటి పై అవగహన కల్పించి, వీటి నిర్మూలనకు పూర్తిగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికాంత్, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్సై రమాకాంత్,సర్పంచ్ పోకల రేఖ, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్య, ఎంపీటీసీ చారీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది,దివ్యాంగులు,స్థానికులు పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌లో ధర్మారం వాసి మృతి..

## -వెళ్లిన పదిహేను రోజులకే గుండెపోటుతో

## కానరానిలోకాలకు -కుటుంబంలో విషాదం

కోనరావుపేట,ప్రభాతవార్త

ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లిన ఓ వలస జీవి గుండె ఆగింది. వెళ్లిన పదిహేను రోజులకే గుండె పోటు రూపంలో ఆ వలసజీవిని కానరాని లోకాలకు పంపింది. ఈ విషాదకర ఘటన కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మైలారం నర్సయ్య(41)అనే వలస జీవి బహ్రెయిన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు.గత కొన్నేళ్లుగా బహ్రెయిన్ దేశం వెళ్లుతూ తన కుటుంబాన్ని సాకుతున్నాడు. ఇటీవలే వెకేషన్ పై ఇంటికి వచ్చిన నర్సయ్య, తిరిగి ఈ నెల 5న మళ్లీ బహ్రెయిన్ వెళ్లాడు. అక్కడ బల్దియా కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో నర్సయ్య ఎప్పటి మాదిరిగానే డ్యూటీకి వెళ్లుతున్న సమయంలో వెహికల్‌లోనే గుండెపోటుకు గురై మృతి చెందాడని తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించారు. నర్సయ్య మరణ వార్త వినగానే కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. నర్సయ్యకు భార్య అనురాధ, కుమారుడు అభినాష్, కూతురు శృతిలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ గున్నాల అరుణ కోరారు.



# ఈ నెల 30న ఛలో హైదరాబాద్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 30న ఛలో హైదరాబాద్ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యుడు కొండ్ర శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. టి ఎంఆర్‌పిఎస్ జిల్లా కమిటీ నాయకులు యాసర్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. డిమాండ్ల సాధనకు ఈ నెల 30న ఇందిరా పార్కులో బహిరంగ సభను చేపట్టనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజక వర్గం నుంచి మాదిగలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టెపల్లి దుర్గాప్రసాద్, వడ్లూరి శ్రీనివాస్, ఈర్ల ప్రేమ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, కుమ్మరి నవీన్, లక్ష్మణ్ తదితరులున్నారు.

# ధాన్యం డబ్బులు ఖాతాల్లో జమా చేయండి

## -కోనరావుపేటలో రైతుల ఆందోళన

కోనరావుపేట,ప్రభాతవార్త



నెల రోజులు గడిచిన ధాన్యం డబ్బులు ఖాతాల్లో జమా కాలేదని, వెంటనే జమా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో రైతులు విలేకర్ల ముందుతో వారి గోడు వెల్లబోసుకున్నారు. పండించిన వరి పంటను కేంద్రాల్లోకి తరలించి, కొనుగోలు చేసే వరకు తంటాలు పడ్డామన్నారు. అలాగే తరుగు, తూకంలో అవకతవకలకు పాల్పడి, ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నెల రోజులైనా ఇప్పటి వరకు తమ బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమా చేయలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమా చేయాలని రైతులు కోరుతున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## -- దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ముదిరాజ్ సంఘం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇరవేణి రాజు మాట్లాడుతూ... హుజురాబాద్ జీఎస్‌ఆర్ యుట్యూబ్ ఛానల్ కు చెందిన ముదిరాజ్ బిడ్డ కెమెరామెన్ బండి సంజయ్ ని కిడ్నాప్ చేసి నానా చిత్రహింసలు పెట్టి ముదిరాజ్ కులాన్ని దూషించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి పదవి నుండి తొలగించాలని ముదిరాజ్ లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో యావత్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈరవేణి రాజు, ఉపాధ్యాక్షులు కందుల రాజు, కార్యదర్శి ఈరవేన పైడయ్య, డైరెక్టర్లు ఈరవేన సంజీవ్ కుమార్, ఈరవేన మల్లేష్, ఈరవేన శ్రీకాంత్, నేదురురాజు నాంసానిపల్లి, ఉప సర్పంచ్ ఈరవేన రమేష్ పాల్గొన్నారు.

# పేరుకే పెద్దాసుపత్రి... పోస్టులు మాత్రం అవుట్ సోర్సింగ్ పద్ధతిలో

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకే పెద్దాసుపత్రి పిలువబడుతుంది. ఆసుపత్రిలో కొనసాగుతున్న పూర్తి స్థాయి వైద్య సిబ్బంది అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే కొనసాగుతున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్‌గా పర్మినెంట్ ఉద్యోగులను నియమించాల్సి ఉండగా, ఈ సెంటర్‌లో మాత్రం అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారు. అంతేగాకుండా 4 ఎఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేశనపల్లి, అడవి శ్రీరాంపూర్‌లో మొదటి ఎఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉండగా, ముత్తారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో మొదటి ఎఎన్ఎంలుగా మాత్రం వారధి సొసైటీ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పర్మినెంట్ సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ కు అర్హత సాధించిన మామిడాలపల్లి విద్యార్థిని

వీణవంక, ప్రభాత వార్త:

దేశ వ్యాప్తంగా డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఐదు వేలు మంది విద్యార్థులు అర్హత సాధించగా, అందులో భాగంగానే వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి రాజమణి లక్ష్మారెడ్డి దంపతుల కూతురు అనూష అర్హత సాధించినందుకు అభినందనలు తెలుపుతూ, రాబోయే కాలంలో పై చదువుల్లో ప్రతిభ కనబరిచి ఆమె కలలు కన్న ఐఎఎస్ కావాలని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కలికోట శ్రీనివాస్ భార్య సుష్మా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ మేరకు సోమవారం మృతురాలి భర్త కలికోట శ్రీనివాస్, కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. సుష్మా మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా కొంత ఆర్థిక సహాయం చేశారు.

# కోరుట్ల ఎస్సైకి సహకార సంఘాల చైర్మెన్లు సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** కోరుట్ల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్‌ను కోరుట్ల మండల సహకార సంఘాల అధ్యక్షులు పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మెన్లు సింగిరెడ్డి నర్సారెడ్డి,బండి భూమయ్య,అయిల్నేని జగన్మోహన్ రావు,గడ్డం ఆదిరెడ్డి,ఎలిశెట్టి భూమారెడ్డి,చింతకుంట సాయిరెడ్డిలు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఎలుక రాజు యాదవ్ నియామకం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామానికి చెందిన ఎలుక రాజు యాదవ్‌ను జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు.గొర్రెల కాపరుల అభివృద్ధికి,సంక్షేమానికి కృషి చేయాలని,గొర్రెల పెంపకంలో పశుపోషణ,ఎగుమతులు,అమ్మకాల వంటి నూతన ఆవిష్కరణల కోసం,సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్ హామీ ఇచ్చారు.రాజు నియామకానికి సహకరించిన తెలంగాణ గొర్రెల కాపరుల సంక్షేమం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్‌కు ,రాష్ట్ర సంఘం నాయకులకు,యాదవ కుల బాంధవులకు ప్రతి ఒక్కరికీ ఎలుక రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ జగిత్యాల,పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ వేల్పుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్ జాతికి వెంటనే బహిర్గతంగా క్షమాపణలు చెప్పాలని ముదిరాజ్ మహాసభ గొల్లపల్లి మండల అధ్యక్షులు కోమల్ల జలేంధర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై సోమవారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జలేంధర్ మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని,లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆయనను ఎక్కడా తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐతరవేణి మల్లయ్య,కోమల తిరుపతి, బసవేణి రమేష్,బొండ్ల చంద్రయ్య,కోమల చంద్రయ్య, రాజయ్య, అయితరవేణి ఆశాలు,వెంకన్న,గంగన్న,బొండ్ల ఆకాష్,పలువురు ముదిరాజ్ సంఘ నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## కోల్ మార్కెటింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి జిఎం మార్కెటింగ్ సూర్య నారాయణ అన్ని ఏరియాల జిఎంలతో బొగ్గు డిస్పాచ్‌పై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్జీ 2 నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిఎం ఎ.మనోహర్, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, వకీలుపల్లి మెనేజర్ రవి కిరణ్, ఓసిపి 3 సేఫ్టీ అధికారి భారత్ కుమార్ తదితరులున్నారు. ఏరియాల వారీగా బొగ్గు డిస్పాచ్ వివరాలు తెలుసుకొని, ఈ సేల్‌లో రోడ్డు ద్వారా బొగ్గు డిస్పాచ్ కస్టమర్లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి 3 నెలల్లో వారి యొక్క ఆర్డర్స్‌ను క్లిర్ చేయాలని వారు అన్నారు. అలాగే బొగ్గు డిస్పాచ్ వివరాలను టీ కోడ్ ద్వారా ఏరోజుకారోజు సాప్‌కి అప్లోడ్ చేయాలని సూచించారు.

## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి కెసిఆర్ కానుక షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నిరుపేద ఆడబిడ్డల పెళ్లికి కెసిఆర్ కానుక షాధి ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 30వ వార్డుకి చెందిన నజ్నీన్ అతెరేకి షాధి ముబారక్ పథకం ద్వారా మంజూరైన ఒక లక్ష రూపాయలు విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డల పెళ్లికి కట్నంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు జోడెడ్లల్లా ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలంగాణ ఆచరిస్తే దేశం సంక్షేమ పథకాలను అనుసరిస్తుందని అన్నారు. చెక్కుతో పాటు తన వంతుగా చీర అందజే స్తున్నానని, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఈ కార్యక్రమం అమలు పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 30వ వార్డు ఇంచార్జీ పట్టణ ఉపాధ్యాక్షులు దుమాల రాజ్ కుమార్, ఎఎంసి వైస్‌చైర్మన్ అసిఫ్, జెమీల్, పట్టణ ఉపాధ్యాక్షులు,వొల్లం మల్లేషం, సర్పంచ్,బోనగిరి నారాయణ, తాజోద్దిన్,యూత్ ఉపా ధ్యాక్షులు రాజు,జుంబర్తి శంకర్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సాయినాథ చరిత్ర పారాయణం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





స్థానిక బైపాస్‌రోడ్డు లోని శిరిడి సాయి మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి ఏడు రోజుల వరకు సప్తాహ దీక్షతో సాయినాథ చరిత్ర పారాయణం ప్రారంభమైంది.సాయి చెప్పిన సూత్రాలలో శ్రద్ధ సబూరి ఏపనైనా శ్రద్ధతో చేస్తూ,సమస్త జీవరాసుల పైన మానవత్వ విలువలను సూచిస్తూ ధర్మాన్ని ఆచరిస్తూ భగవంతుని చేరుకోవడానికి సూచించే శక్తియే గురువు.అలాంటి గురువును స్మరిస్తూ సూచించిన మార్గంలో పారాయణాన్ని కొనసాగిస్తూ సమస్త మానవాళికి, ఆయురా రోగ్యా, భోగభాగ్యాలు,పాడిపంటలు,సక్రమంగా ఉండాలని,లోక కళ్యానార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమ క్రతువుని బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, సంజయ్ పండిత్,ప్రభాకర్ శర్మ,నిర్వహించారు.ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు డాక్టర్ సతీష్‌కుమార్,నాగుల కిషన్‌గౌడ్, మారకైలాసం, మానాల కిషన్,తవుటు రాంచంద్రం,కంచి కిషన్,మారుతిరావు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, తిరుపతిగౌడ్, మారుతి, గంగాధర్ ,రామకృష్ణారావు,భక్తులు మాతలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం 9 రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వాగేశ్వరీలో అలరించిన ప్రెషర్స్ డే వేడుకలు

తిమ్మాపూర్:



మండల పరిధిలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎస్పరెంజా-2కె23 పేరుతో ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించినట్లు కళాశాల .చైర్మన్ డా. జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైై ఆయన మాట్లాడుతూ పాత,కొత్త విద్యార్థుల మద్యస్నేహబావాన్ని పెంపొందించడంలో ప్రెషర్స్ డే వేడుకలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే ప్రస్తుత మార్కెట్‌లో తట్టుకోగలరని అన్నారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగంలో ఎన్నో పరిశోదనలు జరుగుతున్నాయి.కావున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన డాన్స్‌లు,నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ సి.హెచ్ శ్రీనివాస్.చంద్రమౌళి తదితరులుపాల్గొన్నారు.

**శ్రీచైతన్యలో ఘనంగా వీడ్కోలు వేడుకలు...**

మండలంలోని ఎల్ యం డి కాలనీలోగల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సీ.ఈ విభాగం ఆద్వర్యంలో విడ్కోలు సమావేం నిర్వహించినట్టు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు,నరేష్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ధర్మపురి,ప్రభాతవార్త :



ముదిరాజ్ కులస్తులను హుజురాబాద్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అవమానించారంటూ స్థానిక ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ నాయ కులు జెట్టి రాజన్న,ఆకుల రాజేష్,బట్టు కృష్ణ,చొప్పల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ మాదిగ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ మాదిగ సంక్షేమ సంఘం నూతన కమిటీని సంఘ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీలో సంఘ నూతన అధ్యక్షులుగా తాండ్ర కిరణ్,గౌరవ అధ్యక్షులుగా జేరిపోతుల కొమురయ్య,ఉపాధ్యాక్షులుగా దావుల రాకేష్‌కుమార్,తడగొండ విజయ్‌కుమార్,ప్రధాన కార్యదర్శిగా నలువాల అంజయ్య,కార్యదర్శిగా నలువాల రమేష్,కోశాధికారిగా కాంపెల్లి రమేష్, సలహాదారు తాండ్ర రాజయ్యను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్ర మంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా నోముల శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెండవ ఉప గవర్నర్ లయన్ సింహ రాజు కోదండ రాం అధ్యక్షులుగా నోముల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా ఆడేపు సమ్మయ్య, కోశాధికారిగా రాయల్ల నవీన్ ఎన్నికైన ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలపుతూ రానున్న కాలంలో సభ్యులందరి సహకారంతో మంచి సేవా కార్యక్రమాలుచేస్తూ క్లబ్‌ను జిల్లా స్థాయిలో ఉన్నతంగా నిలపడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ రెడ్డి, వలస నీలయ్య, మధుసూదన్ రెడ్డి, మోర బద్రేశం, గట్టు రాజయ్య, క్రిష్ణ కిషోర్, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, గజభీమ్కార్ జగన్, కొమురవెల్లి చక్రధర్, దీకొండ భూమేష్ తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# దేశానికి మరోసారి ప్రధాని మోడీ నాయకత్వం అవసరం

**-బిజెపి జిల్లా ఇంచార్జి శేఖర్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : దేశానికి మరోసారి ప్రధాని మోడీ నాయకత్వం అవసరం ఉందని ప్రజలు మరోసారి రాబోయే ఎన్నికల్లో బిజెపిని అధికారంలోకి తీసుకవస్తారాని బిజెపి జిల్లా ఇంచార్జి శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి మండలాధ్యక్షుడు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఇంచార్జి శేఖర్ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోడి ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం కాపీ కొడుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారాని గల్లీ నుండి డిల్లీ దాకా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మోడీ తీసుకవచ్చిన పథకాల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని దేశానికి



మరోసారి ప్రధాని మోడీ నాయకత్వం అవసరముందని తెలిపారు. ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మన దేశానికే కాకుండా ప్రపంచ దేశాలు మోడి నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని మహాజన్ సంపర్కలో భాగంగా జాతీయ నేతలు ఈనెల 27నుండి జూలై 5వరకు పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజలను కలుస్తారాని 8రోజులు కోరుట్ల నియోజకవర్గంలో పర్యటి స్తారాని తెలిపారు. కోరుట్ల నియోజక వర్గంలో బిజెపి భారీ మెజార్టీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, పట్టణా ధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయ కులు గుంటుకసదాశివ్, బిజెవైం రాష్ట్రనాయకులు దొనికెల నవీన్, నాయకులు సోరపాక రమేష్, ఎర్ర లక్ష్మి, తుకారాం గౌడ్, గంప శ్రీనివాస్, మండ లాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, సత్తన్న, జకరయ్య, పంచారి విజయ్, యాదగిరి బాబు, రఘు, వెంకటేష్, శ్రీను, మురళి, నవీన్‌రెడ్డి, సాయి, చందు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

# దశాబ్ది ఉత్సవాలు కాస్త శతాబ్దికాలము వెనుకబాటుకు నిదర్శనం

**-జగిత్యాల జిల్లా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : దశాబ్ది ఉత్సవాలు కాస్త శతాబ్దికాలము వెనుక బాటుకు నిదర్శనమని జగిత్యాల జిల్లా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆరపేట శివాలయ ఆవరణలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, రైతులు అన్ని వర్గాల వారు తెలంగాణ సాధనలో పాల్గొన్నారని కొందరు అమరులైనరాని వారి త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మిగులు బడ్జెట్‌గా ఉన్నటువంటి తెలంగాణ ఇప్పుడు అప్పుల తెలంగాణగా మారిందని కెసిఆర్ నియంత పాలనే దీనికి కారణమన్నారు. నీళ్ళు నిధుల కొరకు సాధించుకున్న తెలంగాణలో నీళ్ళు లేవు నిధులు లేవు ఉద్యోగాలు లేవు విద్య లేదు వైద్యం లేదు పేదోళ్ళకు ఇల్లు లేవు దళిత బంధు పేరుతో దళితులకు సబ్సిడిలు లేవు ఎస్సి ఎస్టి సబ్‌ప్లాన్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. యాదవులకు గొర్రెల పేర్లతో బిసి కార్పొరేషన్ మాటమా యమైందని కేవలం కెసిఆర్ కమీషన్ల కక్కుర్తి కొరకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారాని కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు కుప్పకూలిన పరిస్థితిగా మారిందన్నారు. రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కొరకు చిన్న జిల్లాలు చిన్న మండలాలుఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం ఈ చిన్న జిల్లాల్లో మండలాల్లో పనిచేయడానికి ఉద్యోగులు



ఎక్కడ న్నారాని ప్రశ్ని స్తుదన్నారు. పరిపాలనకు మారుపేరుగా ఉండే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను ప్రజల మంచి చెడు తెలుసు కుని వెంటనే ప్రభు త్వాలకు తెలిపే విధంగా వ్యవహరించగా ఇప్పుడు లేకుండా చేసి ధరణి పేరుతో ఎక్కడెక్కడ భూము లున్నాయో ఆ భూములను అక్రమించుకు న్నారాని తెలిపారు. ఎందరో రైతులు ఈ ధరణితో ఇబ్బంది పాలవుతున్నారాని కెసిఆర్ ప్రభుత్వానికి విద్యార్థుల, రైతుల బాధలు పట్టవని ఇదంతా చూస్తుంటే మనమందరం మళ్ళీ 1 శతాబ్ది కాలం కష్టపడితే తప్ప తెలంగాణ పునర్నిర్మాణం జరగదని తెలిపారు.

## కవి మల్లయ్య మహర్షిని సత్కరించిన మంత్రి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



రంగ నాయక రచయితల సంఘం అధ్యక్షుడు పిన్నింటి మహేందర్ రెడ్డి సంపాదకీయంలో వెలువడ్డ అమృత వర్షిణి పుస్తక సంకలనం ఆర్థిఖ ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆవిష్కరించి మాట్లాడుతూ నేడు జనం సోషల్ మీడియా మోజులో పడటం వల్ల పుస్తక పఠనం చేయడం రోజు రోజుకు తగ్గిపోయిందని, కానీ పుస్తక పఠనం వల్ల మనిషి జ్ఞానంతోపాటు జ్ఞాపక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఆదివారం రోజు సిద్దిపేటలో ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో పుస్తక సంపాదకులు పిన్నింటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమృత వర్షిణి పుస్తక సంకలనంలో పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామ నివాస రైతు, ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్రకార్యదర్శి కూచన మల్లయ్య మహర్షి రాసిన కలలు అలలు కవిత అచ్చైంది. ముఖ్య అతిథి మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా పుస్తకం ఇచ్చి శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోఅరువై మంది కవులు, కవయిత్రులు, సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రం కాసర్లగడ్డ బస్టాండ్ సమీపంలో ఉన్న కోళ్ల ఫారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణకు సోమవారం ప్రజావాణిలో ముత్తారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ కోళ్ల ఫారం ఇళ్ల మధ్యలో ఉండటం వల్ల ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయని, కోళ్ల ఫారంలో కోళ్ల పెంపకం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని, కోళ్ల ఫారం చుట్టూ పక్కల సుమారు 200 నివాస గృహాలు, హోటల్స్, వంద్ల దుకాణాలు, కూరగాయల దుకాణాలు ఉన్నాయని, ఈ కోళ్ల ఫారంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, అంతేగాకుండా చాలా మంది అనారోగ్యాల భారీన పడుతున్నారని తెలిపారు. గతంలో ముత్తారం ఎంపిడిఓకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే కోళ్ల ఫారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో గుడి రాములు, కొసివొజ్జుల చారి, గుడి సంపత్, బాలసాని మొగిలి, అమ్ము వినోద్, పింగలి దేవేందర్, మంగలి సంపత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పరిమితికి మించి పశువులను రవాణా చేస్తున్న వాహనాలు సీజ్

ధర్మపురి,ప్రభాతవార్త :




పరిమితికి మించి ఎద్దులను వాహనాల్లో తరలి స్తుండగా, ధర్మపురి మండల రాయపట్నం గ్రామ చౌరస్తా వద్ద స్థానిక పోలీసులు 3 వాహనాలను అదుపు లోకి తీసుకున్నారు. చిల్ల కోడూరు నుండి రెండు వాహ నాలు, కొటాల నుండి ఓ వాహ నంలో పశువులను పరిమితి మించి రంగారెడ్డి జిల్లాకు తరలిస్తుండగా స్థానిక ఎస్సై దత్తాద్రి ఆధ్వర్యంలో పోలీసులు సదరు వాహనాలను సీజ్ చేయడంతో పాటు అందులో తరలిస్తున్న 56 ఎద్దులను పశువైద్యాధికారి సమక్షంలో విచారణ చేపట్టారు.పశువులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ముదిరాజ్ సామాజికవర్గం పట్ల పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ మెట్‌పల్లి మండలంలోని బండ లింగాపూర్ గ్రామంలో సోమ వారం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం రాస్తారోకొ నిర్వహించారు. ఈమేరకు కౌశిక్‌రెడ్డి తాను చేసిన అనుచిత వాఖ్యలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో సుమారు గంట పాటు ట్రాఫిక్ స్థంబించిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ముదిరాజ్ సంఘ సభ్యులకు నచ్చజెప్పి రాస్తారోకొను విరమింపజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ముదిరాజుల కులం పేరుతో అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశికెరెడి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని తెలిపారు. అలాగే సిఎం కెసిఆర్ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకుని పదవి నుండి తొలగించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సమస్యలపై మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

గల్ఫ్ జెఎసి బృందం ఆధ్వర్యంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాతకు గల్ఫ్ కార్మికుల సమస్యలపై సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్‌పల్లి మున్సిపాలిటి పరిధిలో కౌన్సిలర్ల సహకారంతో వార్డుల వారీగా గల్ఫ్ సమస్యలపై అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జెఎసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, జెఎసి నాయకులు బైరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్సీకి వినతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



జిల్లాలోని అర్హులైన జర్నలి స్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టియు డబ్ల్యూ జెఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావుకు హైద రాబాద్ రోలింగ్ హిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ త్వరలోనే జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లాలోని నియోజక వర్గ ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి, జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులుపోగుల విజయ్ కుమార్, సుంక మహేష్, పైడాకుల బిక్షపతి, ఫణి సుదర్శన్, బోయిని వినోద్, మారం తిరుపతి రెడ్డి, పల్ల మహేష్, రామదాసు, పిట్టల పరమేష్, దాసోహం గోపికృష్ణ, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో నివసించే బక్కూరి శేఖర్ ఇంటి పైకప్పు ఇటీవల వీచిన ఈదురు గాలికి కొట్టుకుపోగా ఇంట్లో సామాన్లు తడిచిపోయాయి. ఇట్టి విషయాన్ని గ్రహించిన గల్ఫ్ సేవా సమితి రత్నాపూర్ ఆధ్వర్యంలో రూ.5వేలను బాధిత శేఖర్‌కు ఆర్థికసాయంగా సోమవారం అందజేశారు. గల్ఫ్‌లో పనిలేక ఇంటికి వచ్చి ఏదో ఒకటి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందజేయాలని కోరారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్ల ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ జిల్ల అధ్యక్షుడు అనిల్ అధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 15 గడుస్తున్న ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందని ఆరోపించారు. నాణ్యమైన భోజనం, ఖాళీగా ఉన్న టీచర్ ,ఎంఈవో పోస్టులకు భర్తి చేసి నాణ్యమైన విద్యా అందించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రవేటు పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. యూనిపామ్ అమ్ముతు విద్యను వ్యాపారం చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి కేటిఆర్ వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేని యెడల విద్యార్థులతో తీవ్ర అందోళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, మనోజ్, రాకేష్, అదిత్య, రామ్ చరణ్, అరవింద్, వేణు, రోహిణి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్‌లో విద్యుత్ ప్రమాదాల నివారణపై శిక్షణ తరగతులు


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి వ్యాప్తంగా ఎంపిక కాబడ్డ 32 మంది ఇఅండ్ఎం ఇంజనీర్లకు స్థానిక నిమ్ శిక్షణ కేంద్రంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ హాజరై ప్రారంభించారు. ఈ శిక్షణలో వారికి రిటైర్డు డివైడిజి ఎలక్ట్రికల్ కె.సత్యనారాయణ యాదవ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఆపరేషన్స్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టం నిర్వహణ, చట్టబద్ధమైన అవసరాల కోసం విద్యుత్ భద్రతా చర్యలు తదితర అంశాలపై వివరించనున్నారు. అనుభవం ఉన్న ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ, సందేహాల నివృత్తి తదితర విషయాల వల్ల విధి నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడుతాయని జిఎం ఎ.మనోహార్ అన్నారు. ఈ శిక్షణను ఎంపికైన ఇంజనీర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నిమ్ ఎస్ఇ ఎస్‌డి హుస్సేన్, అన్ని ఏరియాల నుంచి వచ్చి ఇఅండ్ఎం ఇంజనీర్లు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాం అన్ని ఏరియాల జిఎంలతోసోమవారం బొగ్గు రోడ్డు రవాణా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో కార్పొరేట్ స్థాయి జిఎంలు, అన్ని ఏరియాల జిఎంలు, ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహార్ పాల్గొన్నారు. అన్ని ఏరియాలలో రోడ్డు రవాణా మార్గంలో బొగ్గు రవాణాకు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు, వర్షాకాలంలో బొగ్గు రవాణా, బూమ్ బ్యారియర్స్, వెహికిల్ ట్రాకింగ్ సిస్టం తదితర అంశాలను చర్చించి, ఏరియా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్జీ 2 ఏరియా సిహెచ్‌పి నుంచి ఫేజ్ 2 నుంచి రోడ్డు రవాణా మార్గంలో గుత్తేదారుల నుంచి బొగ్గు రవాణాకు వినియోగిస్తున్న లారీల వివరాలు, బొగ్గు రవాణాకు అంతరాయం ఏర్పడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, ఏరియా జిఎం వివరించారు. ఈసమావేశంలో అఫీషియేటింగ్ ఎస్ఓటూజిఎం జిఎం బచ్చ రవీందర్, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

## జూలై I నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సు

### - డిపో మేనేజర్ మురళీకృష్ణ

**వేములవాడ, ప్రభాతవార్త :**

తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకై జూలై 1 నుండి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు భక్తుల రద్దీ దృష్ట్యా వేములవాడ మరియు కరీంనగర్ నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టిఎస్ఆ ర్టీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలని అన్నారు. జులై 1న రాత్రి 9 గంటలకు వేములవాడ బస్టాండ్ నుండి బయలుదేరి కరీంనగర్‌కు చేరుకున్న బస్సు అక్కడి నుండి రాత్రి 10 గంటలకు అరుణాచలం బయలుదేరుతుందన్నార. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనానంతరం జులై 2వ తేదీ రాత్రి 10 గంటలకు అరుణాచలం చేరుకోనుంది. అరుణాచలేశ్వరస్వామివారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత జూలై 3 సాయంత్రం 3 గంటలకు నెల్లూరులోని గోల్డెన్ టెంపుల్ శ్రీమహాలక్ష్మి అమ్మవారి సన్నిధికి వెళ్లి అక్కడ దర్శనానంతరం జులై 4వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు కరీంనగర్‌కు చేరుకుంటుందని తెలిపారు. ప్యాకేజీ ధరను 4 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కొరకు 9959225926, 7382851826 నెంబర్‌ల ద్వారా సంప్రదించాలని టిఎస్‌ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండి విసి సజ్జనార్ సూచించినట్లు తెలిపారు.

## మాదక ద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలిద్దాం

### - ఎంపిపి గంగం స్వరూపారాణి

రుద్రంగి, ప్రభాతవార్త :




మాదక ద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఎంపిపి గంగం స్వరూపారాణి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత ఆధ్వర్యంలో అధికారులు, నాయకులతో కలిసి యాంటి డ్రగ్ పోస్టర్ ఆవిష్కరణ చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎంపిపి గంగం స్వరూపారాణి మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటుపడితే జ్ఞాపకశక్తి లోపించడం, ఏకాగ్రత లోపించడం, పక్షవాతం రావడం వంటి దుష్పరిణామాలు తలెత్తి జీవితమే నాశనమయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, కళాశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజర్షి చత్రపతి జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




బహుజన్ సమాజ్ వాది పార్టీ అధ్వర్యంలో సిరిసిల్ల లో సోమవారం పార్టీ కార్యాలయంలో రాజర్షి చత్రపతి సాహూ మహారాజ్ 149 జయంతి వేడుకలను నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపెల్లి మధుకర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వర్దవెల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ కొల్హాపూర్ సంస్థానంలో రాజుగా చత్రపతి మహారాజ్ అనేక సంస్కరణలకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. సామాజిక అసమానతలు రూపుమాపెందుకు తన రాజ్యంలో మొట్ట మొదటి సారిగా రిజర్వేషన్ల అమలు పరచారని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో బిసిలందరు ఐక్యతతో బిసిలను గెలుపించుకోవాలని అన్నారు. బిసిల అభున్యతికి బిఎస్‌పి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ ,రమేష్, శ్యాగ యాదగిరి, రాజు, సురేష్, భాను, నరేందర్, భాస్కర్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### -జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపాడాలని జిడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. జిల్లా వికలాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ శాఖ అధర్వయంలో ఏర్పాటు చేసిన ర్యాలీని సోమవారం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ప్రారంభించారు. అనంతరం పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ రాష్ట్రం నిలపడం కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ తమ ఉజ్వల భవిష్యత్తును నాశంన చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అలవాటు పడ్డ యువత నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం బాధ్యతయితంగా డ్రగ్స్ సరఫరా నియంత్రించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, ఉమెన్ ఎంపవర్ కో ఆర్డినేటర్ రోజా, ఎసిడిపివో సుచరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులు ఆలయ ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# మసకబారుతున్న హుజురాబాద్ రాజకీయ చరిత్ర

## పులివెందులను మరిపిస్తున్న హుజురాబాద్ రాజకీయాలు

## ప్రజలకు అందనంత దూరంలో అధికార పార్టీ గ్రాఫ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఒకనాటి ఉమ్మడి రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రాజకీయాలు లౌకిక ప్రజాస్వామ్యానికి దర్పణంగా నిలిచేది. హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఏనాడు ఏ రాజకీయ పార్టీ నుండి ఎవరు గెలిచిన, ఎంతమంది మంత్రి పదవి పొందిన నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలతోని సోదరభావంతో మెలిగేవారు. రాజకీయ పార్టీల నేతలు ఈ నియోజకవర్గంలోని ఐక్యతతో ఈ ప్రాంత ప్రజలు ఎలాంటి ముఠా రాజకీయాలు.. గ్రూపులు, కక్షలు, కార్పణ్యలు, దాడులు, ప్రతిదాడులు ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా ఈ ప్రాంత రాజకీయాలు గోడమీద పిల్లిలా దృష్టి సారించి అధికారం ఉన్న నేతల పక్షాన అండగా నిలిచారే తప్ప ఎలాంటి మాటలు జారడం, ఆగాయిత్యాలకు పాల్పడడం, వివాదస్పదాలకు తావు ఇవ్వకుండా రాజకీయాలు కొనసాగాయి. గత సంవత్సరన్నర కాలంగా హుజురాబాద్ నియోజకవర్గానికి ఏ దష్టశక్తులు ఆవహించాయో గానీ, కడప జిల్లా పులివెందుల రాజకీయాలు ఈ నియోజకవర్గంలో రోజురోజుకు పడగలు విప్పుతున్నాయి. దీనితో రాష్ట్రంలోని 33జిల్లాల పరిధిలో హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయ చరిత్ర మసకబారుతున్నదని, మేధావి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 అక్టోబర్ 30 ఉప ఎన్నిక తర్వాత అధికార బిఆర్ఎస్‌పార్టీ అధిష్ఠానం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందడానికి రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత ప్రాధాన్యత హుజురాబాద్ నియోజకవర్గానికి ఇచ్చి ఒక బిసి కమీషన్ చైర్మన్, ఎస్సి కార్పోరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ, విప్, టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్, ఫిషరీస్ సంస్థ చైర్మన్ పదవులను ఈ నియోజకవర్గ నేతలకు కట్టబెట్టి వందలాది కోట్ల రూపాయల నిధులను అభివృద్ధి పనులకు కేటాయించిన ఆరోజు నుండి ఈరోజు వరకు కుండె తేనెలో ఒక నీటి చుక్క వేసినట్టుగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజురోజుకు వ్యతిరేకత ఎందుకు పెరుగుతున్నదో... రాష్ట్ర అధికార పార్టీ అధిష్ఠానం గుండెల మీద చేయివేసుకుని ఆలోచించాలని ఈ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రెండు పర్యాయాలు హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మన్ననలను ఎలా పొందారో గానీ, ఎమ్మెల్సీ నియామకానికి ఎన్ని అడ్డంకులు ఎదురైన నెల రోజులు ఆలస్యమైన ఎమ్మెల్సీ పదవిని కౌశిక్‌రెడ్డికి కట్టబెట్టి ప్రోటోకాల్ వర్తించేలా ప్రభుత్వ విప్ ఇచ్చినప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో ఈరోజు వరకు అధికార ప్రభుత్వం ఏ మేరకు ప్రజల మన్ననలను పొందిందో.. ఒక్కసారి పునరలోచన చేయాలి. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి రాష్ట్రానికే యువ నాయకుడు, వ్యక్తిగతంగా మంచి ప్రవర్తనగలవాడు. ఆయన అనేక సమస్యలను కొనితెచ్చుకుంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఈయన వల్ల వస్తున్న సమస్యలు కంటిలో నలుసుగా మారడానికి ఆయన నోరును అదుపులో పెట్టుకోకపోవడం.. నోరు జారడం, పలు సందర్భాలలో దురుసుగా ప్రవర్తించడం ఈరోజు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలకు కేంద్ర బిందువుగా మారడాన్ని రాజకీయ పరిశీలకులు బాహటంగా విమర్శిస్తున్నారు. కౌశిక్‌రెడ్డికి, గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ల మధ్య బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం మైత్రి కలిపిన నాటి నుండి గెల్లు దారిలో గెల్లు వెళ్లిపోయాడు. నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో గ్రామాగ్రామాన బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడానికి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేపట్టిన సమావేశాలు అనేక వివాదాలకు తావునిచ్చాయని చెప్పవచ్చు. హుజురాబాద్‌లో ఇద్దరు విలేకరులను చితకబాది భూతులు తిట్టాడని ఆ సమస్య ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారింది. కరీంనగర్‌లో మంత్రి గంగుల కమాలాకర్ సమక్షంలో జరిగిన ఒక సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తనను అవమానాలకు గురి చేస్తున్నారని కంటతడిపెట్టిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయింది. జమ్మికుంట మండలంలో ఒక ప్రజాప్రతినిధి భర్తను హుజురాబాద్‌కు పిలిపించుకుని దళితుడైన ఆ వ్యక్తిని దూషించిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీని అతలకుతలం చేసింది. ఆబాది జమ్మికుంటలో రైతువేదికలో ప్రశ్నించిన రైతును ఎమ్మెల్సీ అవమానపర్చడంతో రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, పత్రికలు, మీడియా తూర్పారా పట్టింది. హుజురాబాద్‌లో మండల స్థాయి మహిళ అధికారిని సిఎం కప్పు ఆటల పోటీల వద్ద అనుచితంగా దూషించినట్లు ఆరోపణలు వచ్చాయి. జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న 15మంది సిబ్బందిని ఆకారణంగా తొలగించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. జమ్మికుంట మండలం వావిలాల, తనుగుల, గుంపుల ఇసుక క్వారీల యాజమాన్యాలను, కాంట్రాక్టర్లను బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు పెద్ద మొత్తంలో డబ్బులు కావాలని బెదిరింపులకు గురిచేసిన ఆరోపణలు వెల్లువెత్తాయి. అయినప్పటికి జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు తెలియకుండా ఈ నియోజకవర్గంలోని పోలీస్ అధికారులపై అధికార పార్టీ నేతలు ఒత్తిళ్ల పెంచడం నచ్చని వారిపై, ప్రశ్నించిన వారిపై కేసులు పురామాయించడం ప్రజాస్వామ్యం అవుతుందా..? హుజురాబాద్ నియోజకవర్గంలో పాత్రికేయుల కట్టడి చేయడం, బెదిరింపులకు గురిచేయడం, దేహశుద్ధి చేయడం, ప్రజాస్వామ్యం అంటారా..? ముదిరాజ్ కులాన్ని దూషించారని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దగ్ధం, ఎవరి మూలంగా ఈ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో పత్రిక, మీడియా స్వేచ్ఛను హరించిన ఏ రాజకీయ పార్టీయైన చరిత్రలో బతికి బట్టకట్టిందా..? అధికార పార్టీ నేతలు ఆలోచనలు చేయాలి. పాత్రికేయ వృత్తిలో ఉన్నవారు ఎప్పుడైన తమ వృత్తి ధర్మానికే లోబడి ఉండాలే తప్ప. పరిధి దాటి అతిగా ప్రవర్తిస్తే ఇలాంటి సంఘటనలే చోటు చేసుకుంటాయి. అయిన హుజురాబాద్ నియోజకవర్గంలో మీడియా రంగాన్ని శాసిస్తే ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి రేపు ఎమ్మెల్యేగా గెలుపొందుతాడా..? ప్రజలు అండగా నిలుస్తారా..? తప్పులు ఇరువైపులా జరుగుతూ ఉంటాయి.. ఆ తప్పులకు ఒక పరిధి ఉంటుంది. పరిధి దాటిన వారు ఎవరైన చట్ట దృష్టిలో నేరస్తునిగా నిలబడాల్సి వస్తుంది. సృష్టిలో మహాశివుడు.. ఘోర తపస్సు చేస్తున్న భస్మసురుడు అనే రాక్షసుడికి నీ తపస్సుకు మెచ్చితిని.. నీ కోరిక ఎమిటో చెప్పు అని అడగగా.. నేను ఎవరి నెత్తిపై చెయ్యి పెట్టిన వారు అక్షణంలోనే బస్మం కావాలని కోరిక కోరడంతో ఆ పరమశివుడు తదాస్తు అన్నాడు. ఆ వెంటనే బస్మాసురుడు మరి ఈ వరం నెరవేరుతుందో లేదో.. ఒకసారి మహాదేవా.. నీ తలపై చేతులు పెడతానని అనడంతో మహాశివుడు పరుగులు తీసాడు. అంటూ హుజురాబాద్ నియోజకవర్గంలో వరం ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయన తలపైనటే చేతులు పెట్టుకునే పరిస్థితులను హుజురాబాద్ నియోజకవర్గంలో దాపరిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలను శాంతిభద్రతల నీడలో ఎవరి రెక్కల కష్టం వారు జీవించే విధంగా రాష్ట్ర అధిష్ఠానం ఈ ప్రాంత నేతలు ప్రజలతో మమేకం కావాలని పగలు, ప్రతీకారాలు, ఈర్ష, ద్వేషాలు ఇలాగే కొనసాగితే.. కడప జిల్లా పులివెందుల రాజకీయాలను మించి హుజురాబాద్ రాజకీయాలు ఆనాటి ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలను తలదన్నే విధంగా పరిస్థితులు మారనున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న పరిస్థితులు నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్నాయి. దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి గ్రాఫ్ రోజురోజుకు అడుగంటిపోతున్నది.

# బస్సు ప్రమాదంలో గాయపడ్డ ప్రతీ ఒక్కరికి అండగా ఉంటాం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

- ఏ ఒక్కరూ అధైర్య పడొద్దు.. గాయపడ్డ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రైవేట్ బస్సు బోల్తా పడి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు గాయపడిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద సోమవారం చోటు చేసుకుంది. రామగుండంకు చెందిన ముస్లిం కుటుంబం బంధువులతో కలిసి హైదరాబాద్‌లో రిసెప్షన్‌కు వెళ్లి సోమవారం రామగుండం తిరిగి వచ్చే క్రమంలో కాట్నపల్లి వద్ద అదుపు తప్పి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. పలువురి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి నుంచి క్షతగాత్రులను గాయాలపాలైన వారిని కరీంనగర్‌లోని గవర్నమెంట్ ఆసుపత్రికి, సీరియస్‌గా ఉన్న వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, వారికి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడారు. అవసరమైతే వైద్యానికి అయ్యే ఖర్చు తాను భరిస్తానని, ఇంకా ఎవరైనా సీరియస్‌గా ఉంటే అవసరమైతే హైదరాబాద్‌కు తరలించి ఉన్నత వైద్యం అందిస్తానని, గాయపడ్డ వారి బంధువులు, సన్నిహితులు ఎవరూ బాధ పడవద్దని, తాను అండగా ఉంటానని, ఏఒక్కరూ అధైర్య పడొద్దంటూ ధైర్యం చెప్పారు. ఆయన వెంట కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 41వ డివిజన్ ప్రెసిడెంట్ ఫజల్, యూత్ కాంగ్రెస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ నజీమ్, రామగుండం మైనారిటీ ప్రెసిడెంట్ గౌస్‌బాబా, శంకర్ తదితరులున్నారు.

# మాంగళ్యాన్ని నిష్ఠతో చేసేది స్వర్ణకారులే

- కార్పొరేట్ షోరూముల వలలో పడకండి - స్వర్ణకార సంఘం నేతల పిలుపు




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హిందూ వివాహ సాంప్రదాయంలో అతి ప్రాముఖ్యత గల మాంగళ్యాన్ని ఎంతో నిష్ఠతో తయారు చేసేది స్వర్ణకారులేనని పెద్దపల్లి నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం, పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు స్పష్టం చేశారు. వివాహ సమయంలో వరుడు, వధువు మెడలో కట్టే మంగళ సూత్రం ప్రాధాన్యతను వివరిస్తూ సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూకార్పొరేట్ షోరూములు చేస్తున్న ప్రకటనలను చూసి ప్రజలు రెడిమేడ్ మాంగళ్యాలను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శ్రీరామోజు రాజు, కోశాధికారి కసపర్తి భాస్కర చారి, గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నర్సయ్య, రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి ప్రకాష్ రావు, జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు విజయగిరి శ్రీనివాస్, విజయగిరి వెంకటేష్, బెజ్జంకి శ్రీనివాస్, పెద్దపల్లి నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచారి, అధిక సంఖ్యలో పురోహితులున్నారు.

# రైతులు నూతన వరి వంగడాలను సాగు చేసి అధిక దిగుబడులు పొందాలి

- శాస్త్రవేత్త డాక్టర్ వర్షాసింగ్




**జమ్మికుంట, ప్రభాత వార్త:** రైతులు నూతన వరి వంగడాలను సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని శాస్త్రవేత్త డాక్టర్ వర్షాసింగ్ అన్నారు. సోమవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ఇర్రి అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ సహకారంతో వరి పంటలో సాగు చేసే కొత్త వరి రకమైన నూతన పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ వర్షాసింగ్ మాట్లాడుతూ... వరి సాగులో ఎప్పుడు ఒకే రకాన్ని వాడకుండా నూతనంగా విడుదల చేసిన విత్తనాలను లేదా విత్తన రకాలను మారిస్తే అధిక దిగుబడితో పాటు చీడపీడల సమస్యలను అరికట్టవచ్చని రైతులకు సూచించారు. అసోసియేట్ సైంటిస్ట్ డాక్టర్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.... రైతులందరూ అంతర్జాతీయ సాధికోశన సంస్థ ఆధ్వర్యంలో విడుదలైన నూతన వరి రకాలను సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. ఒకే రకాన్ని ఎక్కువ సార్లు వేయడం వలన భూసారం తగ్గడమే కాక చీడపీడలు అధికంగా ఆశిస్తాయని తెలిపారు. సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.... వరి సాగులో వచ్చేటువంటి నూతన రకాలు, నూతన సాగు పద్ధతులు రైతులందరూ దృష్టి పెట్టాలని ఇటువంటి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ.... నూతన వరి రకాల సాగులో ఎటువంటి సలహాలు సందేహాలు ఉన్నట్లయితే రైతులకు శాస్త్రీయంగా అందుబాటులో ఉంటామని తెలిపారు. అదే విధంగా ఎంపిక చేసిన రైతులకు నూతన వరి వంగడాలను అందజేశారు. జి. మల్లారెడ్డి, వెంకట రెడ్డి, వై. తిరుపతి లకు ఇర్రి శాస్త్రవేత్తల చేతుల మీదుగా వరి పరిశీలన క్షేత్రాల చిరు సంచులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్తలు, ఇర్రి ఫీల్డ్ కో ఆర్డినేటర్ నవీన్, రైతులు పాల్గొన్నారు.

# మంత్రులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌రెండు రోజుల మహారాష్ట్ర పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుంచి రోడ్డు మార్గాన రెండుప్రత్యేక బస్సులు, కార్లతో కూడిన భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. సిఎం కెసిఆర్ వెంట మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగులకమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావుతో కలిసి రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటిచందర్ పాల్గొన్నారు. వారితోపాటు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు ఉన్నారు.



# దివ్యాంగురాలికి చేయూత

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దివ్యాంగురాలికి సహాయం చేయాలని ప్రసార మాధ్యమాల్లో అభ్యర్థనను జిల్లా యంత్రాంగం పరిగణలోకి తీసుకుంది. శారీరక దివ్యాంగత్వంతో ఉన్న ఓ బాలికను తల్లి మోసుకుంటూ వెళ్తుందని, ఆమెకు సాయం చేయాలని ఓ స్థానిక మహిళ ట్విట్టర్ ద్వారా కోరింది. దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికార్ సిహెచ్.సంధ్యారాణి ఈ పోస్ట్‌పై స్పందించారు. మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన ఆ బాలికకు వీల్ చైర్‌ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ చేతుల మీదుగా సోమవారం అందించారు. ఈ బాలికకు బ్యాటరీతో నడిచే వీల్ చైర్‌ని కూడా అందించేందుకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేయించినట్లు జిల్లా సంక్షేమ అధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ నవీన్, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న రాజ్‌ఠాకూర్

**- రామగుండంలో కాంగ్రెస్ రాత మారనుందా ?**

**- ఏడు పర్యాయాలు వరుస ఓటమి ఫలించేనా ?**

**- ఆసక్తిగా ఎదురు చూస్తున్న పార్టీ శ్రేణులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. 1989లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా గెలుపొందకుండా వరుసగా ఓటమి పాలవుతుంది. ఇక ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించి తీరుతామన్న కసితో పార్టీ కార్యకర్తలున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం 2009కి ముందు పునర్విభజన జరగక ముందు మేడారం అసెంబ్లీ నియోజక వర్గంగా ఉండేది. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే మేడారం నియోజక వర్గం ఉండేదడి. ఆ తరువాత 2009లో రాష్ట్రంలో అసెంబ్లీల పునర్విభజన జరిగాక, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం ఉమ్మడి మండలంలోని గ్రామాలను కలిపి రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంగా జనరల్ కేటగిరితో నూతన నియోజక వర్గంను ప్రకటించారు. అప్పటి నుంచి కానీ, మొదటి నుంచి కానీ మరే ఎన్నికల ఓట్లు చూసిన కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా సూచిస్తుంది. ఇక్కడ పరిశ్రమలలో కూడా కాంగ్రెస్ పార్టీ అనుబంధకార్మిక సంఘాలు విజయం సాధించిన ఉధంతాలు ఉన్నాయి. అలాగే ఇక రామగుండం మున్సిపల్ ఎన్నికలలో కూడా వరుసగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్‌గా గెలుపొందడమే కాదు కౌన్సెలర్‌లు కూడా మెజారిటీ సంఖ్యలో గెలుపొందిన సందర్భాలు ఉన్నాయి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రకటించాక కూడా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, అధికార టిఆర్ఎస్ పార్టీ సభ్యుల కంటే మరో నలుగురు కార్పొరేటర్లు అదనంగా గెలుపొందారు. ప్రస్తుత కార్పొరేషన్‌లో కూడా డబుల్ డిజిట్‌లోనే ఉంది కాంగ్రెస్ పార్టీ గెలుపు. ఈ పరిణామాలు అన్ని కూడా ఈ సారి యువకులలో ఛాలెంజ్ స్వభావం లేపింది. ఎందుకంటే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు అధికంగా ఉంటారు. అందుకే ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు మరోసారి పార్టీ అవకాశం ఇచ్చి రామగుండం అభ్యర్థి గెలుపును రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామని వందలాది మంది



విద్యార్థి, యువకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం అని ధీమాగా ప్రతి యువకుడు రాజ్‌ఠాకూర్‌కు భరోసా ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలవదో ఈసారి ఆ ఎన్నికల అంతు చూస్తామని యువకులు చాలా మంది అంటున్నారు. ఇక్కడి ప్రజలు, యువకులు భావిస్తున్న విధంగానే కర్ణాటక రాష్ట్రంలోని ఎన్నికల ఫలితాలను చాలా మంది ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతున్నారు. రామగుండంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొగ్గు గని కార్మికులు అప్యాయంగా పలకరించి ఈ సారి గెలుపు నీదే అని కార్మికులు స్వచ్ఛందంగా అంటున్నారని రాజ్‌ఠాకూర్‌తో ప్రచారంలో పాల్గొంటున్న యువకులు తెలిపారు. ఈ సారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు మరింత ఆసక్తితో ఉన్నారని రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ చెప్పారు. ప్రస్తుత పరిణామాలు పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

# గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎలాంటి సమస్యలు తలెత్తవద్దు - పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**




**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** తెలంగాణ గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోతో కలిసి తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 73 కేంద్రాల్లో 21,937 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని,ఆయా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి సమస్యలు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.అభ్యర్థులు చివరి నిమిషంలో ఇబ్బంది పడకుండా ఆయా కేంద్రాలకు ముందుగా చేరుకోవాలని అన్నారు.పరీక్ష సమయానికి ముందే అభ్యర్థులను హాల్‌లోకి తనిఖీలు నిర్వహించి పంపించడం జరుగుతుందని,పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే గేట్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు.ఎలక్ట్రానిక్ పరికరాలు,విలువైన నిషేధిత వస్తువులను పరీక్ష హాల్‌లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఫోటో గుర్తింపు కార్డును ఇన్విజిలేటర్‌కు చూపించాలని,హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని తెలిపారు.ఓఎమ్మార్ సీట్‌పై అభ్యర్థి వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పరీక్షా నిర్వహణ ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో వినోద్‌కుమార్,తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ స్వీట్స్ బ్రాంచ్‌ను

# ప్రారంభించిన కేటీఆర్

**- గిఫ్ట్ ఏ స్మైల్‌కు విరాళం ఇచ్చిన నిర్వాహకులు**



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండలానికి చెందిన పోతుగల్ గ్రామ వాస్తవ్యులు బాలక్రిష్ణ తన గ్రామంపై ఉన్న మమకారంతో హైదరాబాద్‌లో పోతుగల్ స్వీట్స్ పేరుతో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా కొత్తపేట నుంచి నాగోల్ వెళ్లే రోడ్డులో పోతుగల్ స్వీట్స్ మూడవ బ్రాంచ్‌ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కెటిఆర్ నిర్వహిస్తున్న గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కోసం తమవంతు సహాయంగా చెక్కును నిర్వహకులు కెటిఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ పుట్టిన ఊరిపై మమకారంతో ఊరి పేరుతో వ్యాపారం ప్రారంభించి, తన గ్రామ ఖ్యాతిని నలువైపులా చాటుతున్న బాలక్రిష్ణను అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ఎంపిపి జనగామ శరత్ రావు, పోతుగల్ సింగల్ విండో చైర్మన్ తన్నీరు బాపు రావు తదితరులున్నారు.

## కరీంనగర్ వార్త

### లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దృష్టి సంరక్షణ

# చైర్మన్‌గా పూదరి దత్తా గౌడ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి జిల్లా దృష్టి సంరక్షణ చైర్మన్‌గా పెద్దపల్లి జిల్లాకు చెందిన నేత్ర వైద్య సహాయకులు లయన్ పూదరి దత్తా గౌడ్‌ను నియమించినట్లు క్లబ్ 320జి గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ ద్వారా 43,272 మందికి ఉచితం కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో 8654 మందికి ఉచితంగా కంటి అద్దాలను దాతల సహాయంతో పంపిణీ చేశామని, 808 మందికి ఉచిత రవాణా, భోజన వసతులతో రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని, 991 మంది మరణాంతరం కళ్లు దానం చేయడానికి అవగాహన కల్పించి, వారి దగ్గర నుంచి ఒప్పంద పత్రాలను స్వీకరించామని లయన్స్ క్లబ్ దృష్టి సంరక్షణ చైర్మన్ పూదరి దత్తా గౌడ్ తెలిపారు. ఈ పదవీతో నాబాధ్యత మరింత రెట్టింపు అయిందని, ప్రతీ గ్రామంలో ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి,ర అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, అంధత్వ నిర్మూలనే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. దీనికి సహకరించిన లయన్ చిదుర సురేష్, లయన్ కట్కూరి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్ మిత్రులు మాదర్ ఖాన్, అలీ, అబ్దుల్ వాసే, బుద్ధార్థి సతీష్, భూతగడ్డ చందు, సొన్నాయి టెంకమ్ అశోక్ కుమార్, గౌస్ హుస్సేన్ అభినందనలు తెలియజేశారు.

# పఠనాసక్తి విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచుతుంది

**- మొబైల్స్ వాడకంతో పిల్లల్లో ఆరోగ్య సమస్యలు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల పరిధిలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో సోమవారం రోజున విద్యార్థులకు పఠనోత్సవ (రీడింగ్ డే) కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఈఆర్‌టీ నుండి ముఖ్య అతిథులుగా రాంబాబు, ఏఎంఓ ఆశోక్‌రెడ్డి, విద్యాధికారి కె శ్రీనివాస్‌రెడ్డి గార్లు హాజరై మాట్లాడుతూ తరగతి గధులలో విద్యార్థినీ, విద్యార్థుల పఠనా సామర్ధ్యాలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. పఠనం ద్వారా విద్యార్థుల్లో ఏకాత్రగతతో బాటు, భాషా పరిజ్ఞానం పెరుగుతుందని వివరించారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద తమ పిల్లలు మొబైల్ ఫోన్స్‌కు అలవాటు పడకుండా జాగ్రత్తలు వహించాలని, పుస్తక పఠనం ద్వారానే జ్ఞాణం పెరుగుతుందని విద్యార్థులకు నిత్యం తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇంటర్నెట్ వాడకం వలన కలిగే లాభ, నష్టాలను కూడా వివరిస్తూ, పుస్తక పఠనం అనేది విద్యార్థి దశలో నిరంతరం కొనసాగే ప్రక్రియ అని వారు అన్నారు. పఠనాసక్తిలో విద్యార్థులు పోటా పోటీగా, ఆసక్తిగా, హుషారుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ

- విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

- జమ్మికుంట సిఐ బి. రమేష్



జమ్మికుంట, ప్రభాత వార్త: విద్యార్థులు భారత ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణ సిఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాలతో మాని, వాటిని మానేస్తేనే జీవితం ఖుషి అంటూ నినాదాలు చేస్తూ పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట సిఐ బి. రమేష్ మాట్లాడుతూ..... యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు, యువత సరదా కోసం చెడు వ్యసనాలకు అలవాటు పడి, మానసికంగా, ఆరోగ్య పరంగా నష్టపోతూ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని తెలిపారు. యువత దేశానికి భవిత అన్నారు. యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ పాషా, మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సదానందం, సుధాకర్, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కారించాలని మండల తహసీల్దార్ అంబటి రజితకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పెన్షనర్లు చాలా సమస్యలను ఎదుర్కుంటున్నారని తమ సంఘంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల ఇరువై ఆరువేల మంది సభ్యులుగా ఉన్నారని వారు ఎదుర్కుంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తహసీల్దార్‌ను కోరారు. ప్రతి నెల 1వ తేదిన పెన్షన్ చెల్లించాలని నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కటుకం భూమయ్య, సంస్థాగత కార్యదర్శి ఎల్లారెడ్డి, కోశాధికారి కల్లెం సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి సాగుపై సమీక్ష



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చిలుక రవీందర్ అధ్యక్షతన యాసంగి సాగుపై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుబీమా, రైతుబంధు పథకాలు రైతులకు అందిస్తున్నారని తెలిపారు. సాగుపై అధికారులు రైతులకు పలు సూచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, మండల వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు టి. సాయికుమార్, కె. ప్రసన్న కుమార్, కె. రాజశేఖర్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగాధర లో ఏబివిపి బందు విజయవంతం



గంగాధర ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏబివిపి విద్యా సంస్థలకు ఇచ్చిన బందు పిలుపు సోమవారం విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని సకాలంలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని అలాగే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని టీచర్ అండ్ ఎంఇఒ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బందు పిలుపు ఇవ్వడంతో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బందు పాటించాయి.

## చిన్నారి వైద్యానికి ఎల్ఓసి అందజేత



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని గుండి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి జుమేరా ఫిరదోస్ నిమా (12) సంవత్సరాల వయసులో రెండు కిడ్నీలు చెడిపోవడంతో తల్లిదండ్రులు వైద్యానికి లక్షల్లో ఖర్చు చేశారు. దీంతో కార్యకర్తల ద్వారా విషయం తెల్సుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బాధిత కుటుంబ సభ్యులకు రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కాగా తమకు ఆపద సమయంలో ఎల్ఓసి అందజేసి సహాయం చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు అందుకున్న కేశవపట్నం నివాసి



శంకరపట్నం, ప్రభాత వార్త: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన పల్లె స్వరూప కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు ను అందుకున్నారు. ఆదివారం పరకాలలో జరిగిన ఇంటర్నేషనల్ 2023లో భాగంగా క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేశవపట్నం గ్రామం నుండి పల్లె స్వరూప కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఎక్సలెన్స్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి జ్యోతి వ్యవస్థాపకురాలు చైర్ పర్సన్ డా. రజిని రుద్రమ, ముఖ్య అతిథులుగా ప్రముఖ జానపద గాయకురాలు కనకవ్వ, మాజీ గూడ చైర్మన్ మద్రి యాదవ రెడ్డి, కన్స్యూమర్ రైట్స్ కమీషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ కూరాకుల అనిత రెడ్డి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ చైర్మన్ సాయి రమేష్ గౌడ్, ఆత్మకూరు ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, బలగం సినిమా ప్రముఖ సినీ నటులు, బాహుబలి, గబ్బర్‌సింగ్ సినీ ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటి చేస్తా



జమ్మికుంట, ప్రభాత వార్త: అధిష్టానం అవకాశం ఇస్తే హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటి చేయుటకు సిద్ధంగా ఉన్నానని జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు వాసంశెట్టి మార్కండేయ ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలు మేనిఫెస్టోను పురస్కరించుకుని అమలు చేసే విధంగా తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరపున చేయుటకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికి సేవ చేయాలని ఆలోచనతో ఉన్నానని ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికి అన్ని మండలాల విలేకరులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ పాలసీ, సొంతింటి పథకం అమలు చేస్తానని రోడ్లు, ఎలక్ట్రిసిటి, డ్రైనేజీ, మంచినీరు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ సభ్యుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా వెదిరిపల్లి మ ండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా జోన్ చైర్మెన్ కర్ర శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, ప్రజలకు లయన్స్ క్లబ్ తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్ర ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి మదుసుదన్ రెడ్డి, లయన్‌మోహన్, లయన్ బేతి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారావు, తిరుపతి, రమేష్, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రయోజనం

- ప్రధానోపాధ్యాయులు ఏనుగు ప్రభాకర్‌రావు

గంగాధర ప్రభాతవార్త: విద్యార్థులకు పుస్తకాలు పఠనం అన్ని విధాలుగా మెలవుతుందని ఒద్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం విద్యార్థులకు పఠనాభివృద్ధి కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరతో పరిహారం చెల్లించాలి

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని రూరల్ - ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టేబోయే నేషనల్ గ్రీన్‌ఫీల్డు హైవే నిర్మాణం కోసం మంథని మండలంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరలో పరిహారం చెల్లించచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం మండలంలోని పోతారం, నాగారం, కన్నాల, పందులపల్లి, పుట్టపాక గ్రామాల రైతులకు చెందిన భూములు నేషనల్‌హైవే రోడ్డు కిందకు పోతున్న రైతులతో ఆయన మాట్లాడారు. మండలంలోని 167 ఎకరాల వరకు హైవే రోడ్డుకింద రైతుల భూములు పోతునా న్నయని కొంతమంది రైతులకు సంబంధించిన భూమి మద్యలో నుండి హైవే రోడ్డు పోతుందని దీనివలన రోడ్డు రెండు వైపుల రైతుకు సంబంధించిన భూమి ఉండటంతో రోడ్డు అవతల పక్కన ఉన్న భూమిలోకి వెళ్లటానికి రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయిన



అలాంటి పరిస్థితులు ఉన్న భూములను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఇటీవల మండలంలోని నాగారం, కన్నాల, పందులపల్లి, పోతారం తదితర గ్రామాల్లో అధికారులు భూములు కోల్పోతున్న రైతుల వివరాలు భూమిలో ఉన్న ప్రాపర్టి పైపులైన్లు, బోర్లు మొదలైన వాటి వివరాలు సేకరించారని ఆయన అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. అదేవిధంగా మంథని-కరీంనగర్ ప్రధాన రహాదారిపై పుట్టపాక వద్ద గ్రీన్‌ఫీల్డు హైవేకు అండర్‌పాస్ రోడ్డు ఇస్తున్నారని అదేవిదంగా మంథని - గోదావరిఖని ప్రధాన రహాదారిపైన వందలాది బొగ్గు లారీలు ప్రతినిత్యం తిరుగు తాయానని పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు లు విరివిగా పోతాయని అందుచేత నాగారం గ్రామం వద్ద కూడ నేషనల్ హైవేకు అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట కన్నాల సర్పంచ్ మంగా దామోదర్‌రెడ్డి, రైతులు అయిలి ప్రసాద్, తిరుపతి, మోహన్ తో పాటు భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పాడే కట్టిన ముస్తాబాద్ ముదిరాజ్‌లు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



నాలుగు రోజుల క్రితం పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ముస్తాబాద్ మండల ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పాడే కట్టి పట్టణ కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సోమవారం శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం నాయకులు మాట్లాడుతూ బాధ్యతా యుతమైన పదవీలో ఉండి ముదిరాజ్ కులస్తులను ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, బేషరతుగా తెలంగాణ ముదిరాజ్ బిడ్డలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు ముస్తాబాద్ నుంచే శ్రీకారం చుడుతామని, అధికార పార్టీ నాయకుల ఇళ్లు ముట్టడిస్తామని తెలిపారు. అధికార పార్టీ నాయకుడైన కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే వారు చేసిన వ్యాఖ్యలకు మీదు మద్ధతు ఇచ్చినట్లుగా భావించాల్సి వస్తుందని, ముదిరాజ్ సామాజిక వర్గం పార్టీలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కటై రానున్న రోజుల్లో మీ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రాణవేణి లక్ష్మణ్, మండల అధ్యక్షులు పిట్ల రాంగోపాల్, ప్రధాన కార్యదర్శి చాడ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు, జాల బిక్షపతి, శంకర్, అబ్రమేని సాయిలు, సత్యనారాయణ, అనమేని రాములు, పుల్లూరి రవి, కంచం లక్ష్మణ్, కంచం నర్సింహులు, గీస బిక్షపతి, విద్యాధర్, గీస శంకర్, చీకోటి మహేష్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులున్నారు.

# కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 గని ఉద్యోగులకు గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణకు కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఆర్జీ 3 జిఎం ఎన్. సుధాకర్, మెనే జర్ ఎన్.సుధాకర్ రావు సోమవారం ప్రారంభించారు. ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాక్రిష్ణ నేతృత్వంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజు సహకారంతో నెల రోజుల పాటు ఉద్యోగులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం ఎ.సుధా కర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ఉద్యోగులు గుండె పోటుతో మరణిస్తున్నారని, మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు దీనికి ప్రధాన కారణమ ఆయన తెలిపారు. ఇటువంటి స్క్రీనింగ్ క్యాంపుల ద్వారా పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏవైనా సమస్యలుంటే ముందుగానే గుర్తించి ప్రాణ హానీ నుంచి బయట పడొచ్చని, ప్రతీ ఉద్యోగి ఈ స్క్రీనింగ్ క్యాంప్‌లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, గని మెనేజర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, టిబిజికెఎస్ ఆర్జీ 3 బ్రాంచి కార్యదర్శి జక్కుల దామోదర్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, ఫిట్ సెక్రటరీ వేగోళం మల్లయ్య, భద్రాచలం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి ప్రైవేట్ బస్సు బోల్తా

**- 40 మంది మహిళలకు గాయాలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రాజీవ్ రహాదారిపై సోమవారం ఉదయం ప్రైవేట్ సర్వీస్ బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా పడిన సంఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి రాజీవ్ రహాదారిపైన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... స్థానికుల కథనం ప్రకారం రామగుండంకు చెందిన ముస్లిం కుటుంబం వివాహం అనంతరం తిరిగి రామగుండానికి వస్తున్న సందర్భంలో సోమవారం కాట్నపల్లి గ్రామ స్టేజీ వద్ద ప్రమాదం జరిగింది. ప్రైవేట్ బస్సులో 70 మంది మహిళలు ఉ న్నారు. సం ఘటన విష యాన్ని తెలుసుకున్న సిఐ క్రరె జగదీష్ ఆధ్వ ర్యంలో ఎస్ఐలు విజయేందర్, అశోక్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 12 మందిని కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం పంపించారు. ఇందులో ఇద్దరు మహిళల తలలకు తీవ్ర గాయాలు అవడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనుకోని ప్రమాదంజరగడంతో వివాహ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువులు, కుటుంబ సభ్యుల రోధనలతో ఆసుపత్రి ప్రాంగణం మిన్నంటింది. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళలను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే



విజయరమణా రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్ పరామర్శించారు.




# మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి డా. భారతి**

మంథని - ప్రభాతవార్త



మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని మంథని సీనియర్ సివిల్ జడ్జి డా. భారతి అన్నారు. సోమవారం మంథని కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటికి దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలనని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిగౌడ్, బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కె. రఘోత్తంరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్‌కాచే, కన్నూరి శ్రీహరితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశ్రాంత ఉద్యోగులు తాహసీల్దార్ గిరి కి వినపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంతపెద్ద సంఖ్యతో తమ సభ్యత్వం కలిగి ఉన్న తమ సంఘం 1983లో ఏర్పడిందని రాష్ట్రంలోని 33 జిల్లా శాకలు 262 మండల శాఖలు కలిగి ఉందన్నారు. హైదరాబాద్‌లో పాటు వివిధ జిల్లాలో 100 స్వంత భవనాలు కలిగి ఉన్న సంఘమని వారు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్నామని వారు తెలిపారు. పెన్షనర్లు వివిధ ఆనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో లక్షల్లో బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున 1వ పిఆర్‌సి సిఫారసు కు అనుగుణంగా పెన్షనర్ల మూల వేతనం నుండి 1శాతం మినహాయించి పూర్తిస్తాయిలో ఇహెచ్‌ఎస్ నను అమలు పర్చాలని వారు కోరారు. ప్రభుత్వం రెండవ పిఆర్సీ ని నియమించి ఐఆర్ చెల్లించాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న రెండు డిఆర్‌లను చెల్లించాలని ప్రతినెల ఒకటవ తేదీనే పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మార్వాక సత్యనారాయణ, కార్యదర్శి తనుగుల విజయ్‌కుమార్, కోశాదికారి కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు చందుపట్ల సుధాకర్‌రెడ్డి, ప్రతినిధులు శశికళ, ఖాజామోయినోద్దీన్, అవధాని మోహన్‌శర్మ,కొంతం రామకిషన్, చందుపట్ల పాండురంగారెడ్డి, రాంపల్లి ప్రకాశ్, వొల్లాల శంకర్‌లింగం, రామడుగు మారుతీరావు, పెండ్యాల తిరుమలయ్యా, పోచం, రామయ్యా, రేపాల సత్యనారాయణ, పురుషోత్తం, పల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోతే కాలువల వద్ద పిండ ప్రధానం



**రామడుగు ప్రభాతవార్త:**
రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు చేపట్టిన మోతే కాలువల నిర్మాణం నాలుగేళ్లు గడిచిన నేటికి పూర్తి కాలేదని సోమవారం మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో షానగర్ వరద కాలువ శిలాఫలకాలముందు నిరసన కార్యక్రమం చెపట్టి పిండ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే సాగునీటి రంగానికి ప్రాజేక్టుల నిర్మాణం కోసం అధిక నిధులు మంజూరు చేశామన్నారు. చొప్పదండి నియోజక వర్గాన్ని మరో కోనసీమాల మారుస్తానన్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు లక్ష్మిపూర్ పంప్‌హౌస్, కాకతీయ కెనాల్, వరద కాలువ ఎడారిని తలపించిన కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మోతె కాలువల నిర్మాణం చేసి ఒటీలు ఏర్పాటు చేయడానికి జూన్ 2019లో అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి శంకుస్థాపన చేసి నాలుగేళ్లు గడిచిన అంగుళం పనికూడా జరగలేదని కనీసం భూ సేకరణ కూడా సక్రమంగా చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చొప్పదండి నియోజక వర్గం మరో కోనసీమగా మారిందని చెప్పుకు తిరుగుతున్న ఎమ్మెల్యే రవిశంకర్ కోనసీమాగా ఎక్కడ మారిందో బహిరంగ చర్చకు వచ్చి చూపించడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయం దగ్గరలో ఉన్నందున ప్రభుత్వం వెంటనే భూసేకరణ చేసి, రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించి మోతె కాలువల పనులను పూర్తి చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నం రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాడే శంకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి సభ్యుడు జవ్వాజి హరీష్, బాపిరాజు, కట్ల శంకర్, సైండ్ల నర్సింగం, నేరేళ్ల మారుతి, తోట రవి, శ్యామ్‌సుందర్ రెడ్డి, ఆసిఫ్, ముచ్చె సుదీర్, భువన్‌కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 50 వేల విరాళం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆధునీకరణ నిమిత్తం రాపెల్లి శ్రీధర్ రూ.50 వేలు విరాళం అందించారు. తన తల్లి జ్ఞాపకార్థంగా పాఠశాల ఆధునీకరణకు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షిరిడీ సాయిబాబాను దర్శించుకున్న జడ్పిటిసి



**చందుర్తి, ప్రభాతవార్త :**
మహారాష్ట్రలోని షిరిడి సాయిబాబా ఆలయాన్ని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ సోమవారం దర్శించుకుని పూజలు చేశారు. అలాగే నాసిక్ జిల్లాలోని ముక్తిదామ రామాలయం, శ్రీత్రయంబకేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో బ్రహ్మ విష్ణు మహేశ్వర మూడు లింగాలు ఉన్నాయి. వీటిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలందరూ సాయిబాబా ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని బాబాను వేడుకున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మహేశుని మల్లేశం



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన మహేశుని మల్లేశం నియామకం అయ్యారు. ఈ మేరకు చార్టర్ గవర్నర్ చిదుర సురేష్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యదర్శిగా దూస రాము, కోశాధికారిగా మామిడి రాజేష్ పవార్, మొదటి ఉపాధ్యాక్షులుగా గొల్లపల్లి నరేష్, క్లబ్ కో ఆర్డినేటర్‌గా నలుమాచు సుధాకర్, క్లబ్ మార్కెటింగ్ చైర్మెన్‌గా కొల్లూరి జితేందర్, క్లబ్ సర్వీస్ చైర్మెన్‌గా తొడుపునూరి లక్ష్మయ్య, క్లబ్ మెంబర్‌షిప్ చైర్మెన్‌గా పెద్ది లక్ష్మికాంతం,క్లబ్ డైరెక్టర్‌గా మోర భద్రేశం, కొల్లూరి ఆనందం, వల్లాల క్రిష్ణహరి, తాటికొండ శ్రీనివాస్, బత్తుల భూమయ్య, చింతల రవి, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చిదుర సురేష్ మాట్లాడుతూ చొప్పదండి లయన్స్ క్లబ్ అత్యుత్తమ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మెన్ గట్టు రాజయ్య, క్లబ్ సభ్యులు కట్ట చిరంజీవాచారి, కొల్లూరి ఆంజనేయులు, కొటగిరి విజయ్‌కుమార్, పెద్ది మురళికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మోడి పరిపాలన దేశానికి ఆదర్శం



**చొప్పదండి ప్రభాతవార్త:**
దేశ ప్రధాని నరేంద్రమోడి పరిపాలన మన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని బిజేపి దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని చాకుంట, ఆర్నకొండ గ్రామాలలో బూత్ శక్తి కేంద్ర ఇంచార్జీలు పెద్ది వీరేశం,మొగిలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బిజేపి కార్యక్రమంలో ఆయన పాల్గోని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరడి శివారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిపాక రాములు, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణారెడ్డి, బూత్ అధ్యక్షులు కుక్కల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్, చీకట్ల శ్రీనివాస్, గుంటి ఐలయ్య, కడారి హన్మంతు, అజయ్, ఒబిసి మోర్చా మండల నాయకులు గాండ్ల వేణు, దళిత మోర్చా నాయకులు కాదాసి అకిల్, పాల్గోన్నారు.

## అంతర్జాతీయ డ్రగ్స్, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ డ్రగ్స్,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాదక ద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి కృషిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస రాజు, డిసిపివో స్వర్ణలత, ఎంపిడివో లచ్చాలు, ఇంచార్జి ఎంపివో విజయేందర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుస్మిత, ఆర్ఐ మధు, చైల్డ్ లైన్ టీమ్ మెంబర్ మౌనిక, జూనియర్ అసిస్టెంట్ ఫయాజ్, చీర్లవంచ సర్పంచ్ జక్కుల రవీందర్, బిఆర్ఎస్ నాయకులు జలందర్‌రెడ్డి, బుస్స లింగం, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీస్ కూంబింగ్ దాడులు



**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండలంలోని హనుమాన్ తండా, సర్పంచ్ తండా, బడితండా, అడ్డబోరు తండా గ్రామాలలో సోమవారం రుద్రంగి, చందుర్తి పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలపై కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ దాడుల్లో 15 లీటర్ల గుడుంబా, 30 కిలోల ఇప్పపువ్వును స్వాధీనం చేసుకొని ధ్వంసం చేయగా 18 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేస్తున్న ఏడుగురిలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన బెల్లం, నాటుసారా అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో చందుర్తి, రుద్రంగి పోలీసులు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి సాహూ మహారాజ్ జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త:**
భారత రిజర్వేషన్ల పితామహుడు, మహారాజ్ భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్థంభం ఛత్రపతి సాహు మహారాజ్ 149వ జయంతి వేడుకలను చందుర్తి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ సాహూ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కౌశిక్‌రెడ్డిపై భగ్గుమన్న ముదిరాజ్‌లు

- చందుర్తిలో ర్యాలీ-దిష్టిబొమ్మ దగ్ధం



చందుర్తి, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చందుర్తి ముదిరాజ్‌లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను చందుర్తి గ్రామ ముదిరాజులు సోమవారం దగ్ధం చేశారు. ముదిరాజ్, మత స్యశాఖ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల బాబు, ఎన్నారై మోతె బాబు ఆధ్వర్యంలో ముదిరాజ్‌లు మండల కేంద్రంలో కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను హేళన చేస్తూ మాట్లాడిన కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకపక్క ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజ్ తల్లిపాలు తాగి పెరిగానని చెప్తూ ముదిరాజ్‌లను అక్కున చేర్చుకుని అత్యంత ఉన్నత పదవులు ముదిరాజ్‌లకు కేటాయిస్తుంటే కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లను అవహేళన చేస్తూ అసభ్య పదజాలాలను మాట్లాడుతూ యావత్ ముదిరాజ్ జాతిని అవమానించడం సరికాదని వెంటనే కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ జాతికి క్షమాపణలు చెప్పాలని లేకుంటే ఊర్లలో తిరగనియ్యకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వల్ల శ్రీను, మట్కాం దేవయ్య, గ్రామ ప్రభాకర్, రేగుల శంకర్, మట్కాం తిరుపతి, పల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ



చందుర్తి, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు మంచి, చెడు అనే దానిపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు మాద క ద్రవ్యాలకు అలవాటుపడితే జీవితం నరకంగా మారుతుందని, యువత మాదక ద్రవ్యాలవైపు వెళ్లకుండా చదువు, క్రీడల్లో రాణించాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసై ఎంతోమంది జీవితాలను వృధా చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ లీలారాణి, ఎస్ఐ రమేష్, ఐకెపి ఎపిఎం రజిత, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవి, అంగన్వాడీ ఉపాధ్యాయులు భూజ్యోతి, మంజుల, అనసూర్య, సంధ్య, అనిత జ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి సేవిస్తూ, తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 230 గ్రాముల గంజాయి స్వాధీనం



తంగళపల్లి, ప్రభాతవార్త : అక్రమంగా గంజాయి సేవిస్తూ, తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ ఉపేందర్ తెలిపారు. సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తంగళపల్లి మండలం మండేపల్లి డబుల్ బెడ్‌రూం వద్ద సోమవారం నాడు గంజాయి అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ లక్ష్మారెడ్డి సిబ్బంది నరేందర్, సంపత్‌తో కలిసి సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో అక్కడికి వెళ్లగా ఆ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఓ వ్యక్తి తిరుగుతూ కనిపించగా అతన్ని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 230 గ్రాముల గంజాయి దొరికిందని వెంటనే ఆ వ్యక్తిని విచారించగా వడిచర్ల జాన్ ప్రతాప్‌రెడ్డి, వేములవాడ మండలం నాంపల్లి గ్రామ వాస్తవ్యుడిగా గుర్తించినట్లు తెలిపారు. ప్రతాప్‌రెడ్డి గంజాయి తాగడమే కాకుండా అమ్ముతాడని, ఇతని మీద వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి 230 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ వెల్లడించారు.

## ప్రారంభోత్సవాలకు రండి

- మంత్రులకు ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆహ్వానం



వేములవాడటౌన్, ప్రభాతవార్త : వేములవాడ పట్టణంలో త్వరలో జరగబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేయాల్సిందిగా మంత్రులను ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆహ్వానించారు. అభివృద్ధి కార్యక్రమాల పనుల ప్రారంభోత్సవాలు, భూమిపూజ, శంకుస్థాపనలకు రావాలంటూ మంత్రులు కేటిఆర్, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్‌లను ఎమ్మెల్యే ఆత్మీయ ఆహ్వానం పలికారు. పర్యాటకశాఖ ద్వారా రూ.12 కోట్లతో చేపట్టే గుడి చెరువు సుందరీకరణ పనుల భూమిపూజ కార్యక్రమాన్ని మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వేములవాడ పట్టణంలో జరిగే బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను ఎమ్మెల్యే ఆహ్వానించారు.

## వేములవాడలో వీధి కుక్కల హల్‌చల్



వేములవాడటౌన్, ప్రభాతవార్త : వేములవాడ పట్టణంలోని రాంమందిర్ వీధి, మోచివాడ, కుమ్మరి వీధుల్లో కుక్కలు హల్‌చల్ చేస్తూ చిన్నారులను వెంబడిస్తుండడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే వీధి కుక్కల బెడదను తప్పించి ప్రజలకు రక్షణ కల్పించాలని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి కోరారు.

## తంగళపల్లిలో పాఠశాలల బంద్ విజయవంతం



తంగళపల్లి, ప్రభాతవార్త : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తంగళపల్లి మండలంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైనట్లు బీజేవైఎం అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేక పాఠశాలలన్ని విలవిల్లాడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటివరకు పాఠ్య పుస్తకాలు అందక విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందని, దుస్తులు లేక పాఠ్య పుస్తకాలు లేక విద్యార్థులందరూ అనేక రకాలుగా ఇబ్బందిపడాలి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వ పాఠశాలలకు సకాలంలో పాఠ్య పుస్తకాలు అందించి మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా డోనేషన్ల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టి పీడిస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ సామనపెల్లి ప్రశాంత్, శ్రీనివాస్, శ్రావణ్, కార్తీక్, అభిరామ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్లు రాజు, విజయలలిత, ఎంపిడివో శ్రీధర్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు మాదక ద్రవ్యాలకు అలవాటుపడి ఉన్నతమైన జీవితాన్ని కోల్పోతున్నారని, మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## జూలై 2న పాలిసెట్ చివరి విడత ధృవపత్రాల పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త : జూలై 2న పాలిసెట్ చివరి విడత ధృవపత్రాల పరిశీలన నిర్వహించడం జరుగుతుందని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశాల్లో తొలిదశలో సీటు వచ్చిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జూన్ 29వ తేదీలోగా ఫీజు చెల్లించాలన్నారు. తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి అడ్మిషన్ పొందాలన్నారు. సీటు వచ్చిన కళాశాలలో జూలై 7 నుండి 10వ తేదీ వరకు రిపోర్ట్ చేయాలన్నారు. ఆదాయ ధృవీకరణ సమర్పించని అభ్యర్థులు కరీంనగర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కొరకు పాలిసెట్ 2023లో ర్యాంకులు సాధించి మొదటి విడత ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కాలేకపోయిన అభ్యర్థుల కొరకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందన్నారు. మొదటి విడతలో పాలిటెక్నిక్ సీటు రానివారు, వచ్చినా చేరనివారు, ఒకవేళ చేరినప్పటికీ మరొక మంచి పాలిటెక్నిక్ కోర్సుకు మారదల్చుకున్నవారు చివరి విడతలో ఐచ్ఛికాలను ఇచ్చుకోవచ్చన్నారు. అభ్యర్థులు తమ అభిరుచి మేరకు వీలయినన్ని ఎక్కువ ఆప్షన్స్ ఇవ్వాల్సిందిగా రాజగోపాల్ తెలిపారు.

## ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన విజయలలిత

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ రూరల్ మండల తహసీల్దార్‌గా విజయలలిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న ఎమ్మార్వోకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వహీద్, ఆర్ఐ అంజద్, సీనియర్ అసిస్టెంట్ సృజన, జూనియర్ అసిస్టెంట్ బాలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు బంద్ విజయవంతం-ఏబీవీపీ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాలో ఉన్న ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలన్నింటిని బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాపాక సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక పాఠశాలలని విలవిలలాడుతున్నాయి,ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు అందగా విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నటువంటి దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నది దుస్తులు లేక పాఠ్యపుస్తకాలు లేక విద్యార్థులందరూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వ పాఠశాలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించి మౌలిక వసతులను కల్పించాలని ఏబీవిపి డిమాండ్ చేస్తూ ఉంది అదేవిధంగా మన ఊరు మన బడి అనే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు.కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా డొనేషన్ల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగలలాగా పట్టిపీడిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందిస్తలేదు సమాధానం చెప్పాలని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పేద మధ్య తరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్య అందించే విధంగా కృషి చేయాలి తప్ప విద్యకు దూరమయ్యే పరిస్థితి చేయొద్దని ఏబీవిపి డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థి పరిషత్ ఉద్యమిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విస్తరక్ నల్ల నవీన్,జగిత్యాల నగర కార్యదర్శి మనువాడ నందు,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ నిరేటి శ్రీనివాస్,వినయ్,విష్ణు,యోగి,సాయి,మనోహర్,గొర్పల్,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకేంద్రం అధ్యక్షులుగా రాజేందర్‌రెడ్డి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని పాల కేంద్రం అధ్యక్షులుగా కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి సోమవారం ఎన్నికయ్యారు. సభ్యులంతా సమావేశమయి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా సుభాష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ముత్యాల రాజు, మాదుగుల సంజీవ్, నల్ల రాజకుమార్, గుడికాడి రాములు, నర్సింలు, మాదుగుల మహేష్, సలహాదారులుగా గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, గంట శ్రీను, ముత్యంరావు, సురేందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బైరా మనీషా

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బైరా మనీషా అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరందకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మనీషా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని,విద్యార్థులకు వీలైనంత తొందరగా ఉపకార వేతనాలు,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక ప్రైవేట్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 18 మండలాలు ఉంటే రెగ్యులర్ ఎంఈఓ లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న నాథుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రెగ్యులర్ ఎంఈవోను నియమించాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాలు అమలు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ బైర మనీషా,జిల్లా బాధ్యులు,హిమబిందు,రమేష్,మనీషా,వరుణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం బలహీన వర్గాలపై చిన్నచూపు

## ముదిరాజ్‌లకు,బలహీన వర్గాలకు టిఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ముదిరాజ్‌లకు,బలహీన వర్గాలకు టిఆర్ఎస్ క్షమాపణ చెప్పేవరకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలో ఇందిరా భవన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఒక్క సామాజిక ముదిరాజ్ వర్గాన్ని విమర్శించడం దీనిని అందరూ తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.మహిళ గవర్నర్‌ను కించపరచడం ఇదివరకే చూశామని,మంత్రి వర్గంలో ఉన్నత వర్గాలలో 5 శాతం ఉన్న వారిలో 10 మంది ఉన్నారన్నారు.60 శాతం ఉన్న బలహీన వర్గాల ఉన్న వారిలో కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు.దేశంలో బిసి యాక్షన్ ప్లాన్ అమలుచేయాలని రాష్ట్రం ఏమైనా ఉందా అంటే ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు.కేవలం పది శాతం వారికి మాత్రమే లక్ష ఆర్థిక సాయం చేస్తాడట అని అన్నారు.ఉన్నత వర్గాలలో రిజర్వేషన్ కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరణ చేశారన్నారు.మరి బలహీన వర్గాల కోసం ఎందుకు సవరణ చేయట్లేదన్నారు.కనీసం 40 శాతం రిజర్వేషన్లు పెంచాలని,కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించడం గురించి బిఆర్ఎస్‌లో చలనం లేదని అన్నారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు అది శ్రీనివాస్,గిరి నాగభూషణం,బండ శంకర్,రాజేందర్,మన్సూర్,మధు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి సమగ్ర వివరాలు నమోదు చేయాలి

## జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

విద్యార్థుల సమగ్ర వివరాలను ఆన్‌లైన్ చేయాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.విద్యార్థి,పాఠశాలకు సంబంధించిన సమగ్ర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు కోసం ప్రభుత్వం సోమవారం జిల్లా విద్యాధికారి అందించారు.సోమవారం జిల్లా విద్యాధికారి అందించారు.జగిత్యాల జిల్లాలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించి,అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రభుత్వం 543 ట్యాబ్‌లను సరఫరా చేసిందన్నారు.ఈ కార్యక్రమాన్ని 26 నుంచి 27 రెండు విడతలుగా జిల్లాలోని ఎంపిక చేసిన పిఎస్,యుపిఎస్ పాఠశాలలకు పంపిణీని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా మొదటి రోజు 270 ట్యాబ్ లను జిల్లాలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన టీచర్స్‌కు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా,ప్లానింగ్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ,సంజీవ్,దేవేందర్‌రెడ్డి,వెంకటరమణ పాల్గొన్నారు.




# అటెండర్లు లేని ప్రభుత్వ పాఠశాలలు

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*



ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని నిరసిస్తూ విద్యా సంస్థల బంద్‌కు పిలుపునివ్వడంతో ముస్తాబాద్ మండల ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం చేశారున. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరంసోతు ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ క్రమక్రమంగా నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం ఊక దంపుడు ఉపన్యాసాలు చస్తూ ప్రచారాలు చేసుకుంటున్నా వాస్తవ పరిస్థితి చూస్తే మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం అటెండర్లు (స్కావెంజర్లు) కూడా లేక పంచాయతీ కార్మికులు వేకువ రాక ముందే శాలలు కంపు కొడుతున్నాయని, కొన్ని పాఠశాలల్లో టీచర్లు తలాకొంత సొమ్ము భరించి సహాయకున్ని నియమించుకున్న పరిస్థితులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మండలానికి పూర్తి స్థాయి విద్యాధికారి లేకపోవడం శోచనీయమని అన్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా వ్యాపారంగా మారిందని, దాన్ని అరికట్టే వారు లేక వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వం విద్యా హక్కు చట్టం అమలు చేసి ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతోపాటు విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని, లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎబివిపి మండల కన్వీనర్ ఫణి కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్,సమీర్, గూడెం గ్రామ ఇన్‌ఛార్జి మధు తదితరులున్నారు.

# రైతు ప్రమాద బాధితునికి హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

కమాన్‌పూర్ మండలకేంద్రానికి చెందిన పందిల్ల సుమన్ రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పూర్తిగా కోల్పోయారు. నిరుపేద కుటుంబానికి చెందిన తన ఆర్థిక పరిస్థితినిచూసి, తన జీవితానికి ఒక నమ్మకాన్ని కల్పిస్తూ మేమున్నాం అంటూ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులంతా కలిసి జమా చేసిన రూపాయలు 1,55,150 రూపాయలు బాధితునికి ఫిక్స్ డిపాజిట్‌గా అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ మాట్లాడుతూ సుమన్‌కు ఆర్థిక సహాయం అందించిన వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చీకటి నిండిన సుమన్ జీవితంలో, మానవత్వాన్ని బ్రతికిస్తూ వీలైనంత ఆర్థిక సహాయం అందించి, వెలుగు నిచ్చే దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్, కోలేటి శివ, మేడగోని విజయ్ రెడ్డి, చైతన్య, మల్యాల మహేష్, మేడగోని సాయి, ఎస్‌డి.జాకీర్, ఎండి.అప్సర్, పంజా సాయిరాం, నారగోని ప్రశాంత్, గోపగాని కుమార్, మంథనిరఘు, గుంజపడుగు నవీన్, పెండ్యాల ఓదెలు, పొన్నం రమేష్, ఈర్ల అజయ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ రైతు బంధు సాయంతోనే ఆర్థిక పురోభివృద్ధి

## లక్షా డెబ్బై ఎనమిది వేల క్వింటాళ్ళ ధాన్యం సేకరణ పూర్తి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంటకరమణారెడ్డి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12 వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ సీజన్‌లో 3,604 మంది రైతుల ద్వారా ఒక లక్షా డెబ్బై ఎనమిది వేల క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని కొనుగోలు జరిపి పూర్తి స్థాయిలో చెల్లింపులు కూడా జరిగినట్లు చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వీరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతులకు రెండు విడతలుగా అందించే రైతు బంధు పథకం ద్వారానే ఆర్థిక పురోభివృద్ధి సాధించడం జరుగుతుందని, సకాలంలో పంట పెట్టుబడి రైతు బంధు రూపంలో అందించడం ద్వారానే వ్యవసాయ పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు.



# బాధిత కల్లుగీత కార్మికులకు చెక్కుల అందజేత

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలో కల్లుగీత వృత్తిలో భాగంగా గాయపడిన శాశ్వత అంగవైకల్యం పొందిన బాధిత కార్మికులకు 5లక్షలు, మామూలు గాయాల పాలైన కార్మికులకు 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు మండల గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళపెల్లి తిరుపతి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సుందరగిరి గ్రామ తాళ్ళపెల్లి రాజయ్యకు 5లక్షలు, రామంచ గ్రామానికి చెందిన బొమ్మగాని రాజయ్యకు 5లక్షలు, రేకొండ గ్రామానికి చెందిన పడాల రాయమళ్ళుకు 10వేల రూపాయల చెక్కును అందజేసినట్లు తిరుపతి తెలిపారు. బాధిత కల్లు గీత కార్మికులకు నష్ట పరిహారం అందించడం పట్ల ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్



సూపరిండెంట్ శ్రీనివాస రావు, సీఐ ఇంద్రప్రసాద్, ఎస్సై సరిత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ముల్కనూర్‌లో గడప గడపకు బీజేపీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల ఇంచార్జి సాయిని మల్లేశం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వం 9సంవత్సరాలలో చేసిన సేవ, సుపరిపాలన, సంక్షేమం గురించి ఇంటింటికి, గడప గడపకు తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బుదార్థి మహేందర్, నాయకులు పొన్నం శ్రీనివాస్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి లోకిని ఆంజనేయులు, బీజేవైఎం దాసరి



హరికృష్ణ, బూత్ అధ్యక్షులు పెసరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అధికారులు కృషి చేయాలి

## అధికారులు అలసత్యం ప్రదర్శించవద్దు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.ఎన్నికల కమిషన్ అధికారులు హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఓటరు జాబితాలో లేవనెత్తిన అభ్యంతరాలు,సలహాలు,సూచనల మేరకు సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్ఓ,ఏఈఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు,మార్పులు చేర్పులు,తొల గింపులు వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు.రానున్న ఎన్నికల



దృష్ట్యా ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా,అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు.18,19 ఏళ్ల వయస్సు గల పౌరులందరి పేర్లను నమోదు చేయడం,20 నుండి 29 వయస్సు కలిగిన వారి పేర్లనమోదులో కొంత గ్యాప్ ఉన్నట్లు ఎన్నికల కమీషన్ గుర్తించిందని,వారందరి పేర్లు జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని అన్నారు.అర్హత గల ఏ ఒక్కరి పేరుకూడా తప్పిపోకుండా ఓటరు జాబితాలో నమోదుచేసే విధంగా స్థానిక సర్పంచుల సహకారం తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మరణించిన,శాశ్వతంగా వెళ్లిపోయిన వారిపేర్లను ఎన్నికల నియమావళి మేరకు,అవసరమైన డాక్యుమెంట్ల జారీ చేయాలని,అన్ని పూర్తయిన తర్వాతనే తొలగింపులు చేపట్టాలని అన్నారు.మొదటి సారి నమోదు అయ్యే విద్యాసంస్థల యాజమాన్యాల సహకారం తీసుకోవాలని అన్నారు.దివ్యాంగుల ఓటర్ల వివరాలు సేకరించాలని,పించన్ల మంజూరు ఉపాధి హామీ సంఘాలు వంటి జాబితాలను ఆయా అధికారుల సహకారంతో సేకరించాలని,ప్రతి ఒక్క దివ్యాంగుల పేరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యిందా లేదా పరిశీలించుకొని నమోదు చేయాలని సూచించారు.80 ఏళ్ల వయస్సు పైబడిన వృద్దుల ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు.ఈఆర్ఓ,ఏఈఆర్ఓల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని,అదేవిధంగా ఆయా గ్రామాలలో ఉన్న ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పులు వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు.బూత్ స్థాయి అధికారులు,స్థానిక పంచాయతీ కార్యదర్శులు,అవసరమైన వారి సేవలు తీసుకోవచ్చని తెలిపారు.ఎన్నికల కమీషన్ జారీ చేస్తేనే ప్రతి ఉత్తర్వు లను ,సర్క్యులర్‌లను చదవాలని అన్నారు. ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి వివరాలతో ఫైళ్లను నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,ఆర్డీవో వినోద్‌కుమార్,తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌కి రిటైర్డ్ ఎంప్లాయిస్ వినతి పత్రం అందజేత

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ గౌట్ రిటైర్డ్ యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఎంప్లాయిస్ మెట్‌పల్లి అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ విశ్రాంతి తెలంగాణ స్టేట్ గౌట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తున్నట్లు ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, సెక్రటరి నందగోపాల్, క్యాషియర్ చిన్నయ్య, దువ్వ నర్సయ్య, కట్టుకం గంగారాం, గాంద్ర ఆనందరావు, డి.గంగారాం, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షకొండలో పఠనోత్సవం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పఠనోత్సవం(రీడింగ్ కాంపెయిన్) కార్యక్రమంను ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నేటి నుండి జూలై 31వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ధారాళంగా చదవడంతో పాటు పఠనాశక్తి కల్గించడం కోసం ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలని అంతే కాకుండా ప్రతి తరగతికి గ్రంథాలయ పీరియడ్ ద్వారా కథల పుస్తకాలు, వార్త పత్రికలు, బాల సాహిత్యం వంటివి ఇచ్చి చదివే సామర్థ్యంను పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంధర్, కృష్ణప్రసాద్, మురళి, ఇమ్యానుయేల్, మమత, ఇబ్రహీం, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు -మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దని మెట్‌పల్లి మున్సిప్ మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ తెలిపారు. సోమవారం మెట్‌పల్లిలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని ఉమెన్స్ ట్రాపికింగకు బాధితులు కావద్దని ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. యువత సన్మార్గంలో నడవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసి తల్లిదండ్రులను ఆనందాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు ఆనంద్, సురక్ష, వెంకట్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగ నిరోదంపై ప్రతిజ్ఞ

**గంబీరావుపేట, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతీరేక దినోత్సవం పురస్కరిచుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మాదకద్రవ్యాల వినియోగ నిరోదంపై పోస్టర్‌ను ఆవిష్కరిచారు. మాదకద్రవ్యరహిత తెలంగాణ న్శిమాదకద్రవ్యాల వాడకం ద్వారా కలిగే దుస్ఫలితాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, మాదకద్రవ్యాల రహిత తరాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరము త్రికరణశుద్ధితో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎఎస్సై ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, హన్మంతరెడ్డిలతో పాటు అంగన్‌వాడి టీచర్లు, బిఎల్ఓలు,విఓలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దు

- సివిల్ జడ్జి, ఇంచార్జి సెక్రెటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కే.వెంకటేష్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జి సెక్రెటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కే.వెంకటేష్ ఆధ్వర్యంలో న్యాయ సేవా సదన్ భవనంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నేటి యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ వారి యొక్క బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, చట్టంలో కఠినమైన శిక్షలు కూడా ఏర్పరిచారని, మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా, రాష్ట్రంగా తయారు చేసుకోవాలని కోరారు. న్యాయ విద్యార్థులను ఉద్దేశించి న్యాయవాద వృత్తి పట్ల, ఇతర చట్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేష్‌తోపాటు న్యా విద్యార్థులు, న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** బాధితులకు సత్వర న్యాయం చేయడానకి గ్రీవెన్స్ డే జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుండి 34 ఫిర్యాదులను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గ్రీవెన్స్ డేను ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని బాదితులకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భూ తగాదాలు ,అస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.ఫ్రెండ్లి పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు.

# విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకే పఠనోత్సవం

- జిల్లా విద్యాధికారి. డిఇఓ సిహెచ్.వి. జనార్ధన్ రావు

**తిమ్మాపూర్:** పాఠశాల స్థాయి నుండి విద్యార్దుల్లో పోటీ తత్వం పెంచేందుకు పఠనోత్సవం ఎంతో దోహదపడుతుందని జిల్లా విద్యాదికారి సిహెచ్.వి.జనార్ధన్ రావు అన్నారు. పఠనోత్సవం రీడింగ్‌కార్యక్రమం ను మండల పరిధిలోని నుస్తూలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు,మండల విద్యాదికారి కె.శ్రీనివాస్ రెడ్డి ,గార్లతో కలిసి సంయుక్తంగా ప్రారంబించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ రగతి నుండి పదవ తరగతి విద్యనభ్యసించే విద్యార్దులు ధారళంగా చదవటం అలవాటు చేసుకోవడం,చదువుతూ, ఆనందం పొందడం.స్వతంత్ర పాఠకులుగా ఎదగడం పఠనోత్సవం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం జూన్ 26 నేటి నుండి జూలై 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి కె.శ్రీనివాస్ రెడ్డి



,సెక్టోరియల్ అధికారి కె.అశోక్ రెడ్డి,హెడ్మాస్టర్ సి.హెచ్ .లక్ష్మన్ రావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ జిల్లాలకు జూన్ నెలలో 27వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలి

- వ్యవసాయ శాఖ సెక్రటరీ ఎం.రఘునందన్ రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్ఎఫ్‌సిఎల్ ఉత్పత్తి చేసిన యూరియాను తెలంగాణ జిల్లాలకు జూన్ నెలలో 27వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ ఎం.రఘునందన్ రావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రటరీ ఎం.రఘునందన్ రావు, ఫర్టిలైజర్ జెడిఎ రాములు రామగుండంలోని ఆర్ఎఫ్‌సిఎల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రామగుండం ఆర్ఎఫ్‌సిఎల్ ఉత్పత్తి చేసిన యూరియాను తెలంగాణ జిల్లాలకు సరఫరా చేయాలని ఆదేశించారు. దీనిలో భాగంగా ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులకు, మార్కెటింగ్ అధికారులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేసి వారిని యూరియాను తెలంగాణ జిల్లాలకు జూన్ నెలలో 27వేలమెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని, ఆర్ఎఫ్‌సిఎల్ ప్లాంట్ జూన్ నెలలో 15 రోజులు యూరియాను ఉత్పత్తి చేయలేదని, తొలకరి వానల కారణంగా ఈ జులై, ఆగస్టు మాసాలలో యూరియా వినియోగం అధికంగా ఉండటం వలన ఫర్టిలైజర్స్ కంపెనీ నుంచి సప్లై ప్లాన్ ప్రకారం యూరియాను పంపించాలని ఆయా కంపెనీలను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ ఆదిరెడ్డి, ఎడిఎ శ్రీనాథ్, కాంతారావు, ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను సత్వరం పరిష్కరించాలి

- నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు.సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై వచ్చిన ఆర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భూసంబంధం, ఉపాధి,ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం,తదితర అంశాలపై వచ్చిన ధరఖాస్తులను ఆయా అధికారులకు అందజేస్తూ,సమస్యను పరిశీలించి సాధ్యాసాధ్యాల మేరకు చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ సమస్యలపై 45 ధరఖాస్తుల అందాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో కోరుట్ల ఆర్డీవో వినోద్‌కుమార్,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# జూలై 1న నిర్వహించు గ్రూప్ 4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్



**కరీంనగర్ ప్రభాతవార్త:** జూలై 1న జరుగు గ్రూప్ 4 పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1న నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్షల కొరకు మొదటి పేపర్‌ను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు, తిరిగి 2వ పేపర్‌ను మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలను రాసే అభ్యర్థులు పేపర్ 1 అభ్యర్థులు ఉదయం 8 గంటల నుండి 9:45 లోగా, మధ్యాహ్నం పేపర్ మధ్యాహ్నం 1:00 గంట నుండి 2:15 లోగా పరీక్షా కేంద్రం లోపల ఉండాలని, ఖచ్చితంగా ఉదయం 9:45, మధ్యాహ్నం 2:15 తరువాత గేట్లను మూసివేయడం జరుగుతుందని, ఆ తరువాత ఎవరిని అనుమతించడం కుదరని తెలిపారు. గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే

# తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదక ద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోఆలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ఐ పట్ల ఆకర్షితులు కావద్దని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, డిసిపి వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి అమర్ చర్ కల్యాణ మండపం నుంచి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక అమర్‌చంద్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకొని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్ మాట్లాడుత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తన ప్రాణ స్నేహితులు రోడ్డు ప్రమాదంలో మరణించారని, ఎంతో భవిష్యత్ ఉన్న వారు మాదక ద్రవ్యాల అలవాటుకు లోనై అర్ధాంతరంగా జీవితాన్నికోల్పోయారని తెలిపారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, డ్రగ్స్ నివారణ కోసం రూపొందించిన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి, జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, డిఅడిక్షన్ సెంటర్ ప్రకృతి ఎన్‌జీవో ఇన్‌ఛార్జి ఎ.రమాదేవి, కౌన్సెలర్ ఛారీ, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కె.వెంకట మాధవ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కాగా మొత్తం 45 అర్జిలు రాగా, రెవెన్యూ సంబంధించినవి 23 కాగా, మిగతా22 అర్జిలు వివిధ శాఖలకు చెందినవి ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులున్నారు.

